జన్మదిన శుభాకాంక్షలు









డా॥ చదలవాడ కృష్ణమూర్తి గారు

మాజీ శాసనసభ్యులు, తిరుపతి

మాజీ ఛైర్మన్, టిటిడి పాలకమండలి

శ్రీమతి చదలవాడ సుమలత

ట్రస్టీ, సి.వి.ఎస్. కృష్ణమూర్తి తేజ ఛారిటీస్

శ్రీమతి చదలవాడ కవిత

ట్రస్టీ, సి.వి.ఎస్. కృష్ణమూర్తి తేజ ఛారిటీస్

మేనేజింగ్ పార్టనర్స్, కృష్ణతేజ గ్రూప్ థియేటర్స్, తిరుపతి

జీవిత పయనంలో ఒక్కొక్క మెట్టు ఎక్కుతూ ఉన్నత శిఖరాలను చేరుకున్న స్వయం కృషీవలుడు, పారిశ్రామికవేత్త, సీనియర్ రాజకీయవేత్త, ఆధ్యాత్మిక చింతనాపరులు, మానవతావాది... తెలుగు గంగా జలంతో తిరుపతి ప్రజల దాహార్తిని తీర్చిన అభినవ భగీరథుడు, టిటిడి పాలక మండలి అధ్యక్ష హోదాలో సామాన్య భక్తులకు శ్రీవారిని చేరువ చేసిన ఆధ్యాత్మిక వేత్త, స్విమ్స్ ప్రాణదాన ట్రస్ట్ రూపకర్త, తిరుపతిని సుందర నగరంగా తీర్చిదిద్దేందుకు మాస్టర్ ప్లాన్ రూపకల్పన చేసిన మూలపురుషుడు, చదలవాడ ట్రస్ట్ ద్వారా విద్యా దానం, వైద్య సేవలు అందిస్తున్న వినయశీలి, ఆదర్శ వ్యాపారవేత్త, మా పెద్దాయన **చదలవాడ కృష్ణమూర్తి గారికి** జన్మదిన శుభాకాంక్షలు

ADMISSIONS ARE IN PROGRESS

BDS, MDS, B.Tech., B.Arch, MBA, MCA, PHARMACY, DEGREE, POLYTECHNIC

EAPCET / ECET / ICET / PGCET / POLYCET CODE: CHDL

అభిమానులు, మిత్రులు, శ్రేయోభిలాషులు మరియు సిబ్బంది

KRISHNA THEJA GROUP OF INSTITUTIONS

MANAGED BY CVS KRISHNAMURTHY TEJA CHARITIES, Chadalawada Nagar, Tirupati - 517506

Chadalawada Ramanamma Engineering College (A)
Chadalawada Ramanamma Engineering (Polytechnic 2nd Shift)
CKS Theja Institute of Dental Sciences & Research
Chadalawada Aruna College of Nursing (Proposed)
Chadalawada Aruna School of Architecture(CASA)
Krishna Theja Degree & PG College
Krishna Theja College of Pharmacy
Krishna Theja College of Hotel Management
Krishna Theja College of Education
Krishna Theja Junior College
Krishna Theja Public School

KRISHNA MURTHY EDUCATIONAL ACADEMY — మాతృ దేవో భవ

✆ 91604 51118, 72079 41253, 72079 41252, 84988 10517 (Diploma), 63053 87277

రాజధాని నిర్మాణానికి తరలిరండి

టీడీపీ జిల్లా అధ్యక్షుడు నరసింహయాదవ్



మీడియాతో మాట్లాడుతున్న నరసింహయాదవ్, మునికృష్ణ తదితరులు

తిరుపతి(ఆటోనగర్), ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): అమరావతిలో ఈనెల రెండో తేదీన రాజధాని నిర్మాణ పనులు చేపట్టడానికి మేధావులు, సీనియర్లు, విద్యావంతులు తరలిరావాలని టీడీపీ జిల్లా అధ్యక్షుడు జి.నరసింహ యాదవ్, డిప్యూటీ మేయర్ ఆర్సీ మునికృష్ణ కోరారు. తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో బుధవారం వారు మాట్లాడుతూ అమరావతిలో రాజధానిని అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం అమరావతి 2.0కు శ్రీకారం చుట్టిందన్నారు. రూ.65 వేల కోట్లతో 8,352 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో రాజధాని రూపుదిద్దుకోబోతుందన్నారు. సోలార్ విద్యుత్ కాంతుల కోసం 2,700 మెగావాట్ల గ్రీన్ ఎనర్జీ ప్లాంట్ ఏర్పాటుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. రాష్ట్రంలో టిడ్కో గృహాలు పూర్తి చేయడానికి నిధులు మంజూరు చేయడం అభినందనీయమన్నారు. ఈ సమావేశంలో నాయకులు మహేష్ యాదవ్, జగన్నాథం, సుబ్బు యాదవ్, రామారావు, రూపేష్ పాల్గొన్నారు.

తిరుమలనగర్ ఇన్‌చార్జ్ కార్యదర్శిగా మురళి

తిరుపతి అర్బన్, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): తిరుమలనగర్ గ్రామ సచివాలయ ఇన్‌చార్జ్ కార్యదర్శిగా ఎస్.మురళి నియమితులయ్యారు. తుడా క్వార్టర్స్‌లో అనుమతులకు మించి కట్టడాలు కడుతున్నా అడ్డుకోకుండా విధుల్లో అలసత్వం వహించినందుకు కలెక్టర్ వెంకటేశ్వర్ కార్యదర్శి స్వాతిశ్రీని సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. ఆ స్థానంలో శెట్టిపల్లి సచివాలయ కార్యదర్శి మురళికి అదనపు బాధ్యతలు అప్పగించారు.

నిత్య విద్యార్థినిలా భారతి..



డ్రాయింగ్ నేర్చుకుంటున్న భారతి

తిరుపతి (కల్చరల్), ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి): చదివించి వైద్య విద్య.. చేసింది ఉన్నతమైన పదవులు.. విశ్రాంత జీవితంలోనూ ఏదో నేర్చుకోవాలన్న తపన. ఆ ఆసక్తితోనే యశోద నగర్‌లోని వేమన విజ్ఞాన కేంద్రంలో జరుగుతున్న వేసవి శిక్షణ శిబిరంలో చిన్నారులతో కలిసి డ్రాయింగ్ నేర్చుకుంటున్నారు తిరుపతి రుయాస్పత్రి విశ్రాంత సూపరింటెండెంట్ డాక్టర్ భారతి. పిల్లలతో కలిసి శిక్షణ పొందుతూ విశ్రాంత జీవితాన్ని ఆస్వాదిస్తున్నారు.

3న కోదండరామాలయంలో పుష్పయాగం

తిరుపతి(టీటీడీ), ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి): కోదండరామాలయంలో ఈనెల 3వ తేదీన పుష్పయాగం నిర్వహించనున్నారు. 2వ తేదీన అంకురార్పణ నిర్వహిస్తారు. మార్చి 27 నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు ఆలయంలో జరిగిన బ్రహ్మోత్సవాల్లో తెలియక చోటుచేసుకున్న లోపాలకు ప్రాయశ్చితంగా పుష్పయాగం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.

గొప్ప సంఘ సంస్కర్త రామానుజాచార్యులు



అనుగ్రహభాషణం చేస్తున్న చిన్నజీయర్‌స్వామి

తిరుపతి (కల్చరల్), ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): భక్తి ఉద్యమంతో సమానత్వాన్ని బోధించి, సమాజాన్ని సంస్కరించిన మహనీయుడు భగవద్ రామానుజాచార్యులని తిరుమల చిన్నజీయర్ స్వామి ఉద్ఘాటించారు. తిరుపతిలోని అన్నమాచార్య కళామందిరంలో టీటీడీ దివ్యప్రబంధ ప్రాజెక్టు ఆధ్వర్యంలో రామానుజాచార్యుల అవతార మహోత్సవాలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. అహోబిలం మఠానికి చెందిన సీతారామన్ రామానుజ వైభవంపై ఉపన్యసించారు. అనంతరం అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు సరస్వతి ప్రసాద్ బృందం సంకీర్తనలు, చిత్తూరుకు చెందిన సంగీత విద్వాంసులు రాజేష్ కుమార్ గాత్ర కచేరి ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్టు ప్రత్యేకాధికారి రాజగోపాలరావు, ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి స్లాట్ బుకింగ్ ద్వారా రిజిస్ట్రేషన్



తిరుపతి రూరల్, ఏప్రిల్30 (ఆంధ్రజ్యోతి): రిజిస్ట్రేషన్ల ద్వారా అధిక ఆదాయం ఆర్జిస్తున్న రూరల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో గురువారం నుంచి స్లాట్ బుకింగ్ సేవలు ప్రారంభం కానున్నాయి. ఈవిధానంతో భూముల, ప్లాట్ల క్రయ,విక్రయదారులు స్లాట్ ద్వారా అపాయింట్‌మెంట్ తేదీ, సమయాన్ని బుక్‌చేసుకునే వెసులుబాటు కల్పిస్తున్నట్లు సబ్ రిజిస్ట్రార్ సి.విజయకుమార్ తెలిపారు. దీనివల్ల వేచిఉండే సమయం తగ్గుతుందన్నారు.

స్లాట్ బుకింగ్ ఇలా

పబ్లిక్ డేటా ఎంట్రీ(పీడీఈ) సిస్టమ్ ద్వారా అధికారిక వెబ్‌సైట్ రిజిస్ట్రేషన్.ఏపీ.జీవోవీ.ఇన్‌లో స్లాట్ బుకింగ్ చేసుకోవాలి. తిరుపతిరూరల్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయ ప్రాంగణంలో క్యూఆర్ కోడ్ స్కాన్ కూడా అందుబాటులో ఉంది.

బుకింగ్ సమయం

రోజూ నిర్ణీత సమయాల్లో ఏడు దఫాలుగా స్లాట్ బుక్‌చేసుకోవచ్చు. స్లాట్‌కి 10నిముషాల సమయం ఉంటుంది. గంటకు ఆరుగురు చొప్పున ఆరువిడతలో 36మందికి బుకింగుకు అవకాశముంటుంది. 12.30 నుంచి ఒంటిగంల మధ్య స్లాట్‌లో ముగ్గురికి అవకాశం ఉంది. బుక్ చేసినప్పుడు రెడ్ కలర్ ఇండికేషన్ కనిపిస్తే స్లాట్ అందుబాటులో లేదని అర్థం. గ్రీన్ కలర్ వస్తే స్లాట్ అందుబాటులో ఉందని సంకేతం. నిర్ణీత రోజుల్లో ఉదయం 10.30 నుంచి సాయంత్రం 5.30గంటలలోపు స్లాట్ బుక్ చేసిన వారికి మాత్రమే రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం ఉంటుంది. స్లాట్ బుక్‌చేసుకుని రిజిస్ట్రేషన్ చేసుకోలేకపోతే మరుసటిరోజుకు రెన్యువల్ చేసుకునే అవకాశం ఉంది.

పారదర్శకంగా రిజిస్ట్రేషన్ల ప్రక్రియ



మధ్యవర్తుల ప్రభావం లేకుండా పారదర్శకంగా ప్రక్రియ నిర్వహించేందుకు వీలుంటుంది. క్రయ, విక్రయదారులతోపాటు సాక్షుల సందర్శన సమయాన్ని ప్రణాళిక ప్రకారం నిర్వహించవచ్చు. దస్తావేజుల ముందస్తు పరిశీలన ద్వారా తిరస్కరణలు, పునఃసందర్శన అవసరాలు తగ్గుతాయి. తొలిరోజు ఉదయం 10.30-11.30గంటల స్లాట్‌లో 10డాక్యుమెంట్లు డిజిటల్ స్లాట్ సిస్టమ్ ద్వారా బుకింగ్ చేసుకున్నారు.

-సి.విజయకుమార్, తిరుపతి రూరల్ సబ్‌రిజిస్ట్రార్

డీపీటీవోకు ఘనంగా వీడ్కోలు



నరసింహులును సన్మానిస్తున్న అధికారులు

తిరుపతి(ఆర్టీసీ), ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి): జిల్లా ప్రజారవాణాధికారిగా పనిచేస్తూ ఉద్యోగ విరమణ పొందిన జి.నరసింహులుకు ఉద్యోగులు బుధవారం ఘనంగా వీడ్కోలు పలికారు. 1992లో ఆయన ట్రైనీ ఆఫీసర్‌గా ఆర్టీసీలో చేరారు. డిపో, వర్క్స్ మేనేజర్‌గా, డిప్యూటీ సీటీఎంగా, సీఎంఈగా, చివరగా డీపీటీవోగా పనిచేశారు. 33 ఏళ్లపాటు ఆయన సంస్థలో అందించిన సేవలను ఉద్యోగులు కొనియాడారు. ఆయన తన అనుభవాలను గుర్తు చేసుకున్నారు. వృత్తి, వ్యక్తిగత జీవితం పట్ల నిబద్ధతతో పనిచేసినప్పుడే విజయం సాధించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ సీటీఎం విశ్వనాథం, పీవో సహజాద్, అకౌంట్స్ ఆఫీసర్ చంద్రమణి, డిపో మేనేజర్లు బాలాజీ, ఏటీఎం రామచంద్రనాయుడు పాల్గొన్నారు.

ఇన్‌చార్జ్ డీపీటీవోగా జగదీష్

తిరుపతి జిల్లా ప్రజారవాణాధికారిగా జగదీష్‌ను (ప్రస్తుతం చిత్తూరు జిల్లా డీపీటీవో) నియమిస్తూ ఆర్టీసీ యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటికే ప్రకటించిన వెంకటరావు బాధ్యతల స్వీకరణకు మరో రెండు రోజులు పట్టనున్నట్లు తెలియడంతో జగదీష్‌కు బాధ్యతలు అప్పగించారు.

గంగమ్మ హుండీ ఆదాయం రూ.13లక్షలు

తిరుపతి(కల్చరల్), ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి): తాతయ్యగుంట గంగమ్మ ఆలయంలో బుధవారం పరకామణి నిర్వహించారు. భక్తులు సమర్పించిన కానుకలు రూ.13,50,612 వచ్చినట్లు ఈవో జయకుమార్ తెలిపారు. 43 రోజులకు గాను ఈ మొత్తం వచ్చినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో పర్యవేక్షణాధికారి ఫణిరాజ సేయన, పోలీసులు, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

గంగమ్మను దర్శించుకున్న భూమన

తిరుపతి(కల్చరల్), ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి): తాతయ్యగుంట గంగమ్మను వైసీపీ ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షుడు భూమన కరుణాకరరెడ్డి బుధవారం దర్శించుకున్నారు. ఆలయ అర్చకుడు అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

టీటీడీ గోశాల మాజీ డైరెక్టర్‌పై చర్యలు తీసుకోవాలి

తిరుపతి(టీటీడీ), ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): తిరుపతిలోని టీటీడీ గోశాల మాజీ డైరెక్టర్ హరినాథరెడ్డిపై చర్యలు తీసుకోవాలని హిందూ దేవాలయాల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు ఎం.జనార్దన్ టీటీడీ జేఈవో వీరబ్రహ్మంను కోరారు. టీటీడీ పరిపాలనా భవనంలో బుధవారం జేఈవోను కలిసి ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. గోశాలలో జరిగిన ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు.

ఘనంగా శ్రీశ్రీ జయంతి

తిరుపతి(కల్చరల్), ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి): మహాకవి శ్రీశ్రీ 115వ జయంతిని తిరుపతిలో రాయలసీమ రంగస్థలి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి నివాళి అర్పించి, సేవలను కొనియాడారు. కార్యక్రమంలో గుండాల గోపినాథరెడ్డి, రాజా, శాంబోల హరినాథ్, కేశవరెడ్డి, చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు న్యాయం చేయాలి



రుయా మార్చురీ వద్ద ఆందోళన చేస్తున్న బాధితులు, కార్మిక సంఘ నేతలు

తిరుపతి (వైద్యం), ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి): భవనం పైనుంచి పడి చనిపోయిన వారి కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున పరిహారం అందించాలని అఖిల భారత భవన నిర్మాణ కార్మికుల సంఘం అధ్యక్షుడు సుబ్బుయాదవ్ డిమాండ్ చేశారు. తిరుపతి రూరల్ పరిధిలోని తిరుమలనగర్‌లో భవనం పైనుంచి పడి మృతిచెందిన కార్మికులు బి.శ్రీనివాసులు, వసంత్, కె.శ్రీనివాసుల మృతదేహాలకు బుధవారం రుయా మార్చురీలో పోస్టుమార్టం నిర్వహించారు. సీఐటీయూ నేతల సమక్షంలో బాధితులు మార్చురీ ముందు ఆందోళనకు దిగారు. కుటుంబాలకు అండగా ఉన్న వారు చనిపోతే ప్రభుత్వం పట్టించుకోక పోవడం సరికాదన్నారు. న్యాయం చేసే వరకు ఇక్కడి నుంచి కదిలేది లేదని స్పష్టం చేశారు. భవన యజమాని, పోలీసులు అక్కడకు చేరుకుని న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించి, మృతదేహాలను తీసుకువెళ్లారు.

మందుబాబుల ఘర్షణ

- ఇద్దరికి తీవ్ర గాయాలు



గాయపడిన రాజశేఖర్

తిరుపతి(నేరవిభాగం), ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి): స్థానిక తిలక్ రోడ్డులో బుధవారం మధ్యాహ్నం ముగ్గురు మందుబాబులు ఘర్షణపడ్డారు. ఇద్దరు గాయపడ్డారు. రాజశేఖర్, పెద్దబ్బ రెడ్డి తిలక్ రోడ్డులోని ఒక వైన్ షాపులో మద్యం కొని మిద్దెపైకి వెళ్లారు. ఇంతలో ఒక వ్యక్తి వచ్చి తాను ఈ దుకాణంలోనే పనిచేస్తానని, ఏమి కావాలన్నా తెచ్చి ఇస్తాను అని చెప్పి వారి నుంచి రూ.500 తీసుకున్నాడు. ఆర్డర్ ఇచ్చినవి ఎంతసేపైనా తీసుకురాకపోవడంతో అతని కోసం రాజశేఖర్ కిందకు వచ్చాడు. సరైన సమాధానం చెప్పకపోవడంతో రాజశేఖర్ అతన్ని నిలదీశాడు. వారి మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. ఇంతలో కిందకు దిగిన పెద్దబ్బరెడ్డి కూడా అతనితో గొడవకు దిగాడు. ఇంతలో అక్కడే మందు తాగుతున్న మరో వ్యక్తి కర్ర, ఇనుప రాడ్ తీసుకుని రాజశేఖర్‌ను కొట్టాడు. అడ్డు తగిలిన పెద్దబ్బ రెడ్డిపైనా దాడికి దిగాడు. ఇద్దరికీ గాయాలు కావడంతో ప్రైవేటు ఆస్పత్రిలో చేరారు.

రూ.10 లక్షలతో పార్కు అభివృద్ధి




మజ్జిగ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ఆరణి

తిరుపతి(ఆటోనగర్), ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): తిరుమల బైపాస్ రోడ్డులోని ప్రకాశం పార్కును రూ.10 లక్షలతో అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అన్నారు. బుధవారం పార్కులో వాకర్స్‌కు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ మనిషి ఆరోగ్యంగా ఉండాలంటే నడక అవసరమన్నారు. వాకర్స్‌కు మజ్జిగ, అంబలి పంపిణీ చేసిన ప్రకాశం పార్క్ వాకర్స్ అసోసియేషన్ నాయకులను ఆయన అభినందించారు. కార్యక్రమంలో గోపినాథ్, చంద్రకాంత్, గురునాథం, మస్తాన్, జగన్నాథం, దాసు, రాజేశ్వరి, బుజ్జి, సుబ్బయ్య, మునిరత్నం, బలరామిరెడ్డి పాల్గొన్నారు.

అయూబ్‌ఖాన్ సేవలు భేష్

- డిస్కం సీఎండీ సంతోషరావు



అయూబ్‌ఖాన్‌ను సన్మానిస్తున్న సంతోషరావు

తిరుపతి(ఆటోనగర్), ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): ఎస్పీడీసీఎల్ అభివృద్ధికి పఠాన్ అయూబ్‌ఖాన్ అందించిన సేవలు అభినందనీయమని సీఎండీ కె.సంతోషరావు అన్నారు. సదరన్ డిస్కం ప్రాజెక్టుల విభాగం సీజీఎం, ఇన్‌చార్జ్ డైరెక్టర్ పఠాన్ అయూబ్‌ఖాన్ బుధవారం ఉద్యోగ విరమణ సందర్భంగా సదరన్ డిస్కం ప్రధాన కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. సీఎండీ మాట్లాడుతూ అయూబ్‌ఖాన్ సంస్థలో 1989 ఏప్రిల్ 7న ట్రైనీ ఏఈగా విధుల్లో చేరారని, అప్పటి నుంచి ఏఈ, ఏడీఈ, డీఈ, ఎస్ఈ, సీఈ, సీజీఎంగా సంస్థలో 36 ఏళ్లపాటు నిస్వార్థంగా పనిచేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఫైనాన్స్ డైరెక్టర్ వై.లక్ష్మీనరసయ్య, సీజీఎంలు కేఆర్ఎస్ ధర్మజ్ఞాని, రమణాదేవి, శోభావాలంటీనా, జానకిరామ్, జీఎం పి.మురళి, ఈఈలు గంగాధర్ రెడ్డి, వి.చంద్రశేఖరరావు, వేణుగోపాల్, ఏపీఎస్ ఈబీ ఇంజనీరింగ్ అసోసియేషన్ నాయకులు పుల్లా బాలాజీ, రమేష్, నాగరాజు, జయప్రకాష్, భాస్కర్‌నాయుడు, స్వాతి, లక్ష్మి, పేషీ అధికారులు శ్రీధర్, అంజనప్ప తదితరులు పాల్గొన్నారు.

12న పొన్నకాల్వ ఉత్సవం

తిరుపతి(టీటీడీ), ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి): చిత్రా పౌర్ణమి సందర్భంగా గోవిందరాజస్వామి ఆలయంలో ఈనెల 12న పొన్నకాల్వ ఉత్సవం నిర్వహించనున్నారు. స్వామి, అమ్మవార్లు, కృష్ణస్వామి, చక్రత్తాళ్వార్‌ను ఆలయం నుంచి ఉదయం 6 గంటలకు ఊరేగింపుగా తనపల్లి రోడ్డులోని పొన్నకాల్వ మండపానికి తీసుకెళ్తారు. అక్కడ 9 నుంచి 11 గంటల వరకు స్నపన తిరుమంజనం, సేవాకాలం, శాత్తుమొర, ఆస్థానం నిర్వహిస్తారు. సాయంత్రం 5 గంటలకు అక్కడి నుంచి తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయానికి చేరుకుంటారు. గోవిందరాజస్వామి వచ్చే సమయానికి ఆలయ తలుపు ఒక్కటి మూసి ఉంచి బావగారైన గోవిందరాజస్వామి వచ్చారని అమ్మవారు లోపలి నుంచి తొంగి చూస్తారు. అక్కడి నుంచి స్వామి వారు రాత్రి 8.30 గంటలకు తిరిగి గోవిందరాజస్వామి వారి ఆలయానికి చేరుకుంటారు.

డాక్టరేట్ ప్రదానం



లక్ష్మమ్మ

తిరుపతి (విశ్వవిద్యాలయాలు), ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): శ్రీపద్మావతి మహిళా యూనివర్సిటీ ఎడ్యుకేషన్ విభాగ పరిశోధకురాలు బి.లక్ష్మమ్మ డాక్టరేట్ పొందారు. ఏ స్టడీ ఆన్ పేరెంటింగ్ స్టైల్స్, స్టడీ హ్యాబిట్స్ అండ్ అకడమిక్ అచీవ్‌మెంట్ ఆఫ్ సీనియర్ సెకండరీ సైన్స్ స్టూడెంట్స్ అంశంపై ప్రొఫెసర్ టి.శిరీష పర్యవేక్షణలో పరిశోధన పూర్తి చేశారు.

సైబర్ ఉచ్చులో ఎంసీఏ విద్యార్థిని

తిరుపతి(నేరవిభాగం), ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి): తిరుపతికి చెందిన ఒక ఎంసీఏ విద్యార్థిని సైబర్ ఉచ్చులో పడి రూ.1.29 లక్షలు పోగొట్టుకున్న ఘటన బుధవారం చోటు చేసుకుంది. సీఐ రామయ్య వివరాల మేరకు... సీతమ్మనగర్‌కు చెందిన రామమూర్తి కుమార్తె వర్షిని మోహన్‌బాబు యూనివర్సిటీలో ఎంసీఏ మొదటి సంవత్సరం చదువుతోంది. పార్ట్ టైమ్ ఉద్యోగం కోసం వెతుకుతోంది. ఆమె వాట్సాప్ నంబరు గుర్తించిన సైబర్ నేరగాళ్లు చాట్ చేశారు. ఒక యాప్ పంపి, అందులో హోటళ్ల రేటింగ్ ఇస్తే డబ్బులు ఇస్తామని నమ్మబలికారు. దీనికోసం మొదట రూ.వెయ్యి పంపాలని కోరారు. దీనిపై అదనంగా బోనస్ కింద రూ.200 వేశారు. మళ్లీ రూ.3వేలు పంపాలని చెప్పారు. దీనికి అదనంగా రూ.500 వేశారు. ఇవన్నీ నమ్మి ఉద్యోగంపై ఆశతో ఒక్కసారిగా రూ.1.29 లక్షలు పంపింది. ఆ తర్వాత వారి నుంచి సమాధానం లేకపోవడంతో మోసపోయామని గుర్తించి తిరుపతి యూనివర్సిటీ పోలీసులకు ఫిర్యాదు చేసింది. సీఐ రామయ్య కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

కూతురితో తండ్రి అసభ్య ప్రవర్తన

తిరుపతి(నేరవిభాగం), ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): కూతురితో తండ్రి అసభ్యంగా ప్రవర్తించిన ఘటన తిరుపతిలో బుధవారం చోటుచేసుకుంది. బాలిక తల్లి ఈస్ట్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఎస్ఐ మహేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

తెలుగుగంగ పైపులైన్‌కు మరమ్మతులు



తిరుపతి అర్బన్, ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి): మంగళం-శెట్టిపల్లి రహదారిలోని కల్వర్టు కింద తెలుగుగంగ పైపులైన్ లీకేజీని ఎట్టకేలకు అరికట్టారు. ఈనెల 16న 'తెలుగుగంగ నేలపాలు, పైపులైన్ లీకేజీతో చెరువులోకి చేరుతున్న వైనం' శీర్షికన ఆంధ్రజ్యోతిలో ప్రత్యేక కథనం ప్రచురితమైంది. స్పందించిన రేణిగుంట డిప్యూటీ ఎంపీడీవో ప్రభురావు బుధవారం ఘటన స్థలాన్ని పరిశీలించారు. సిబ్బందితో మరమ్మతులు చేయించారు.

డీఎస్పీకి సన్మానం



తిరుపతి(నేరవిభాగం), ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి): తిరుపతి డీఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన కె.భక్తవత్సలంను స్థానిక కూటమి నాయకులు బుధవారం ఘనంగా సన్మానించారు. టీడీపీ నాయకులు శింగంశెట్టి సుబ్బరామయ్య, నగేష్, అర్జున్, శంభోల హరినాథ్, పద్మనాభం, బీజేపీ నేతలు గుండాల గోపినాథ్, సుబ్రహ్మణ్యం రెడ్డి, జనసేన నేతలు మునిరాయల్ పాల్గొన్నారు. డీఎస్పీ మాట్లాడుతూ అందరి సహకారంతో నగరంలో శాంతిభద్రతలను కాపాడతానని తెలిపారు.

పర్యావరణ పరిరక్షణకు నూతన ఆవిష్కరణలు చేయాలి



సదస్సులో పాల్గొన్న నిపుణులు, ప్రతినిధులు

తిరుపతి (విశ్వవిద్యాలయాలు), ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): పర్యావరణ పరిరక్షణకు అవసరమైన నూతన ఆవిష్కరణలు చేయాల్సిన అవసరముందని వక్తలు పేర్కొన్నారు. స్థిరమైన పర్యావరణానికి నూతన ఆవిష్కరణలు అంశంపై పద్మావతి మహిళా యూనివర్సిటీలో ఐడియాథాన్-2025 కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. బెంగళూరుకు చెందిన సెంటర్ ఫర్ సస్టైనబుల్ టెక్నాలజీ (ఐఐఎస్‌సీ) శాస్త్రవేత్త చాణక్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ శాస్త్రీయ విధానాన్ని అనుసరించడం ద్వారా పర్యావరణానికి మేలు చేసినట్టు అవుతుందన్నారు. తిరుపతి ఐఐటీకి చెందిన డాక్టర్ రవిశంకర్ మాట్లాడుతూ సమాజంలోని వివిధ రంగాలకు చెందిన వారు పర్యావరణానికి సంబంధించిన సంయుక్త కార్యాచరణను అనుసరించడం మంచి ఫలితాలు ఇస్తుందని అభిప్రాయపడ్డారు. పర్యావరణ సంబంధ అంశాల్లో ప్రతిభా పోటీలు చేపట్టి, ఇందులో విజేతలకు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రజని చేతుల మీదుగా నగదు బహుమతులు అందజేశారు.

సాంకేతిక విద్యతో ఉపాధి

తిరుపతి (విశ్వవిద్యాలయాలు), ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): సాంకేతిక విద్య ద్వారానే విద్యార్థులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఎస్వీయూ ఇన్‌చార్జి వీసీ ప్రొఫెసర్ సీహెచ్ అప్పారావు అన్నారు. కేంద్ర విద్యా శాఖ ఢిల్లీలో నిర్వహించిన పీఎం-ఉష జాతీయ వర్క్‌షాపులో ఆయన పాల్గొని మాట్లాడారు. డేటా సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ వంటి కొత్త కోర్సులు ఉద్యోగావకాశాలు పొందేందుకు ఉపయోగపడతాయన్నారు. విద్యా పారిశ్రామిక సంస్థలు అనుసంధానమై, ఇంటర్న్‌షిప్‌లు, ప్రాజెక్టులు చేయడం ద్వారా విద్యార్థులకు ప్రాక్టికల్ అనుభవం వస్తుందన్నారు. ఇందులో రూసా కో-ఆర్డినేటర్ రమశ్రీ, సీఈవో వంశీరాయల్ పాల్గొన్నారు.

రామచంద్ర యాదవ్ సేవలు ఆదర్శనీయం



రామచంద్ర యాదవ్, పుష్పావతి దంపతులను సత్కరిస్తున్న నేతలు

తిరుపతి(టీటీడీ), ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి): టీటీడీలో సుదీర్ఘకాలం సేవలు అందించిన రామచంద్ర యాదవ్ సేవలు ఆదర్శనీయమని పలువురు ప్రముఖులు అన్నారు. బుధవారం ఉద్యోగ విరమణ చేసిన రామచంద్ర యాదవ్, పుష్పావతి దంపతులను తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, డిప్యూటీ మేయర్ ఆర్సీ మునికృష్ణ ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మహేష్ యాదవ్, ఎస్వీఎం శ్రీధర్, జగ్గా, సుబ్బు యాదవ్, రూపేష్ పాల్గొన్నారు.

డీసీసీబీ చైర్మన్‌కు ఘన సన్మానం




రాజశేఖరరెడ్డిని సన్మానిస్తున్న భువన్‌కుమార్‌రెడ్డి

తిరుపతి(జీవకోన), ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి) : చిత్తూరు జిల్లా డీసీసీబీ చైర్మన్‌గా నియమితులైన అమాస రాజశేఖర రెడ్డిని తిరుపతి కో-ఆపరేటివ్ బ్యాంకు మాజీ డైరెక్టర్, టీడీపీ నేత భువన్ కుమార్‌రెడ్డి బుధవారం ఘనంగా సన్మానించారు. అమాసను ఆయన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. టౌన్‌బ్యాంకు మాజీ వైస్ చైర్మన్ ఆనందబాబు యాదవ్, నాయకులు వెంకట్, సురేష్ పాల్గొన్నారు.

అధ్యాపకులకు అభినందన

తిరుపతి(కల్చరల్), ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి): స్థానిక ఎస్వీ సంగీత, నృత్య కళాశాలలో బుధవారం రాత్రి అధ్యాపకుల అభినందన సభ ఘనంగా నిర్వహించారు. ఉగాది పురస్కారాలు అందుకున్న కూచిపూడి అధ్యాపకురాలు డాక్టర్ ఉషారాణి, డోలు ఉపాధ్యాయులు మునిరత్నం, వీణ అధ్యాపకురాలు యాళ్ల వాణి, గాత్రం అధ్యాపకులు డాక్టర్ వందన, నాదస్వరం అధ్యాపకులు హరిబాబు, హరికథ అధ్యాపకులు వై.వెంకటేశ్వర్లు, డోలు అధ్యాపకులు నాగేశ్వరరావు, కేసన్న, కృష్ణమూర్తి తదితరులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఉమా ముద్దుబాల, టీటీడీ ఈవో సతీమణి డాక్టర్ జె.శైలజారావు, పూర్వ విద్యార్థులు, అధ్యాపకులు, విద్యార్థులు, కళాకారులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
7
తిరుపతి
జిల్లా వార్తలు
గురువారం 1 మే 2025



నిఘాకు సోలార్ సీసీ కెమెరాలు



గరుడ వారధిపై ఏర్పాటు చేసిన సీసీ కెమెరా

తిరుపతి(నేరవిభాగం), ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి): జిల్లాలో నిఘాకు సోలారు సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నారు. అందులో భాగంగా తిరుపతిలోని గరుడ వారధిపై 5, చంద్రగిరిలో 5, శ్రీకాళహస్తి రూరల్‌లో 6, గూడూరు 2 చొప్పున బుధవారం అమర్చారు. గరుడ వారధిపై ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదాలు, ఆకతాయిల ఆగడాలు, మందుబాబులు మద్యం తాగడం తదితరాలకు చెక్ పెట్టడానికి బుధవారం బ్లిస్ సర్కిల్‌లో రెండు, శ్రీనివాసం వద్ద రెండు, లీలామహల్ నుంచి అలిపిరి వెళ్ళే ఫ్లై ఓవర్‌పై ఒకటి చొప్పున ఐదు సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ఇక, జీవకోన, మంగళం ప్రాంతాల్లో మరో 20 ఏర్పాటు చేయనున్నట్లు సీఐ రాంకిషోర్ చెప్పారు. ప్రస్తుతం కొనుగోలు చేసిన 150 సోలార్ సీసీ కెమెరాలను జిల్లాలో నేరాలు ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తామని ఎస్పీ హర్షవర్ధనరాజు చెప్పారు.

నేటి నుంచి 'వీఐపీ బ్రేక్' వేళల మార్పు

తిరుమల, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): తిరుమల శ్రీవారి వీఐపీ బ్రేక్ దర్శన వేళల మార్పు గురువారం నుంచి అమల్లోకి రానుంది. గతంలో వీఐపీ బ్రేక్ దర్శనాలు ఉదయం 5.30 గంటలకు మొదలై ఉదయం 11 గంటలకు ముగిసేవి. వైసీపీ హయాంలోని టీటీడీ బోర్డు వీఐపీ బ్రేక్ దర్శనాలను ఉదయం 10 గంటలకు మార్చింది. అయినప్పటికీ జనరల్ బ్రేక్ దర్శన భక్తులకు మాత్రం ఉదయం 8 నుంచి 10 గంటల్లోపు.. ఆ తర్వాత ప్రొటోకాల్, రెఫరల్, శ్రీవాణి, ఉద్యోగులకు.. మధ్యాహ్నం ఒంటి గంట వరకు బ్రేక్ దర్శనాలు నడుస్తున్నాయి. కూటమి ప్రభుత్వంలో ఏర్పాటైన ధర్మకర్తల మండలి తిరిగి బ్రేక్ దర్శనాల్లో మే ఒకటి నుంచి పూర్వపు విధానాన్ని ప్రవేశపెట్టేందుకు సిద్ధమైంది. ప్రొటోకాల్, రిఫరెల్, జనరల్ బ్రేక్ దర్శనాలను 7.30లోపు పూర్తి చేసి తర్వాత వీలైనంత మంది సామాన్య భక్తులకు దర్శనం కల్పించేలా టీటీడీ ప్రణాళికలు రూపొందించుకుంది. ఇక సిఫార్సు లేఖలపై ఇచ్చే బ్రేక్ దర్శనాలనూ మే1 నుంచి రద్దు చేసిన క్రమంలో ఉదయం గంట, మధ్యాహ్నం గంటన్నర అదనంగా సామాన్య భక్తులకు దర్శన సమయం లభించనుంది.

ఉదయం 5.45: ప్రొటోకాల్ దర్శనం
6.30: రిఫరెల్ ప్రొటోకాల్, **6.45:** జనరల్ బ్రేక్
10.15: శ్రీవాణి(ఆన్‌లైన్, ఆఫ్‌లైన్), **10.30:** దాతలు
11.00: టీటీడీ రిటైర్డ్ ఉద్యోగులు

- గురు, శుక్రవారాల్లో ఉదయం 8 గంటలకు బ్రేక్ దర్శనాలు ప్రారంభం.

నేడు పింఛన్ల పంపిణీ

తిరుపతి(కలెక్టరేట్), ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని 2,61,230 మంది లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పింఛన్లు గురువారం నుంచి పంపిణీ చేయనున్నారు. ఇందుకుగాను ప్రభుత్వం మంజూరు చేసిన రూ.111.84 కోట్లను ఉదయం 6.30 గంటలకే సచివాలయ అధికారులు లబ్ధిదారులకు ఇంటింటికీ వెళ్లి అందజేయనున్నారు.

క్షతగాత్రులకు కొనసాగుతున్న వైద్య పరీక్షలు

తిరుపతి(వైద్యం), ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి): పాకాల మండలం తోటపల్లి వద్ద మూడు రోజుల కిందట జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి స్విమ్స్‌లో చికిత్స పొందుతున్న గీతమ్మ, క్రిస్‌విన్‌లకు వైద్యులు మెరుగైన వైద్యం అందిస్తున్నారు. ప్రస్తుతం వారి ఆరోగ్య పరిస్థితి కొంత మెరుగ్గా ఉన్నట్లు స్విమ్స్ వైద్యులు పేర్కొన్నారు. మరో రెండు రోజులు గడిచే వరకు వారి ఆరోగ్యం గుర్తించి స్పష్టత రాదని తెలిపారు.

పంచాయతీలో రికార్డుల తారుమారు!

- విచారణకు ఆదేశం

తిరుపతి(కలెక్టరేట్), ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి): ఒకరి ఇంటిపై మరొకరికి.. ఒకే ఇంటిపై రెండు పన్నులు, ఒకరి స్థలానికి ఇంకొకరికి అప్రూవ్ ఇవ్వడం.. ఇలా వైసీపీ హయాంలో జరిగిన అక్రమాలు ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్నాయి. ఇంటి పన్నుల రికార్డులనూ తారుమారు చేశారు. ఇలా తిరుపతి రూరల్, రేణిగుంట పంచాయతీలో జరిగిన అక్రమాలపై డీఎల్‌పీవోలను విచారణాధికారులుగా నియమించారు. తిరుపతి రూరల్ మండలం ఓటేరులో గతంలో పని చేసిన ఓ పంచాయతీ సెక్రటరీ సంతకాన్ని ఫోర్జరీ చేసి మహిళకు ఇంటికి సంబంధించి మరొకరికి ఇంటి పన్ను వేశారు. పద్మావతిపురం పంచాయతీలో ఒకే ఇంటికి ఇద్దరి పేర్లమీద పన్నులు వేసినట్లు తెలిసింది. రికార్డులూ తారుమారైనట్లు సమాచారం. ఈ రెండు ఘటనలపై విచారణకు తిరుపతి డీఎల్‌పీవో సురేష్‌నాయుడిని విచారణాధికారిగా నియమించారు. ఇక, రేణిగుంట మండలం తూకివాకం పంచాయతీలో ఒకరికి చెందిన భూమికి మరొకరికి ఇంటి నిర్మాణం చేసేందుకు అప్రూవల్, ఇంటి పన్ను, విద్యుత్‌సర్వీసులకు ఎన్‌వోసీ ఇచ్చినట్లు తెలిసింది. కలెక్టరేట్‌లో బాధితులు ఫిర్యాదు చేయడంతో డీఎల్‌పీవో ప్రభురెడ్డిని విచారణ అధికారిగా నియమించారు. ఇందులో ఓ ఈవోపీఆర్డీ ప్రమేయం ఉన్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ ఫిర్యాదులపై డీపీవో సుశీలాదేవిని 'ఆంధ్రజ్యోతి' వివరణ కోరగా.. వీటిపై విచారణకు డీఎల్‌పీవోలను నియమించామని నివేదికలు రాగానే బాధ్యులపై చర్యలు ఉంటాయని చెప్పారు. గతంలో ఆఫ్‌లైన్‌లో ఇంటి పన్నులు నమోదు చేసుకోవడంతో కొన్ని చోట్ల అక్రమాలు జరిగాయన్నారు. అందుకని ఆన్‌లైన్‌లో ఆస్తిపన్నులు చెల్లించే విధానం అమల్లోకి వచ్చిందన్నారు.





పద్మావతి బాలికల ఉన్నత పాఠశాలలో పరీక్ష రాసి వస్తున్న విద్యార్థులు - ఎస్వీఎస్ హైస్కూల్‌లో హాల్‌టికెట్ నెంబర్లు చూసుకుంటున్న విద్యార్థులు

ప్రశాంతంగా పాలిసెట్

- 4,640 మంది పరీక్షకు హాజరు

తిరుపతి(విద్య), ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి): పాలిటెక్నిక్ కోర్సుల ప్రవేశానికి బుధవారం 'పాలిసెట్' నిర్వహించారు. ఈ పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు పాలిసెట్ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ వై.ద్వారకానాథ్‌రెడ్డి తెలిపారు. తిరుపతిలో 8, గూడూరులో 5, సత్యవేడులో 2 చొప్పున 15 కేంద్రాల్లో జరిగిన ఈ పరీక్షకు 5,288 మంది హాజరు కావాల్సి ఉంది. వీరిలో తిరుపతిలో 3,363 మంది, గూడూరులో 1,037, సత్యవేడులో 240 మంది చొప్పున 4,640 మంది పరీక్ష రాయగా, 648 మంది గైర్హాజరయ్యారు. అన్ని పరీక్షా కేంద్రాలను సాంకేతిక విద్య ఆర్జేడీ నిర్మల్‌కుమార్ ప్రియా, జిల్లా పరిశీలకుడు డాక్టర్ సత్యనారాయణ పరిశీలించారు.

ఇద్దరికి ప్రత్యేక అనుమతి: తిరుపతిలో టీటీడీ ఎస్వీ బాలిక పాఠశాలలో పరీక్ష రాయాల్సిన ఓ విద్యార్థి గోవిందరాజస్వామి పాఠశాలకు.. మరో విద్యార్థి ఎస్వీ జూనియర్ కళాశాల బదులు పొరపాటున ఎస్వీడబ్ల్యు జూనియర్ కళాశాలకు వచ్చారు. అప్పటికే సమయం మించిపోవడంతో వాళ్లు వచ్చిన కేంద్రాల్లోనే పరీక్ష రాసేందుకు అనుమతించినట్టు ద్వారకానాథ్‌రెడ్డి చెప్పారు.

సూళ్లూరుపేట కమిషనర్ చిన్నయ్యకు రివర్షన్

సూళ్లూరుపేట, ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి): సూళ్లూరుపేట మున్సిపల్ కమిషనరు చిన్నయ్యకు రివర్షన్ ఇస్తూ బుధవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సురేష్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. చిత్తూరు నగరపాలక సంస్థలో శానిటరీ ఇన్‌స్పెక్టర్‌గా ఉన్న చిన్నయ్య పదోన్నతిపై మంగళగిరి మున్సిపాలిటీకి కమిషనర్‌గా వెళ్లగా ఆపై సూళ్లూరుపేటకు బదిలీపై వచ్చారు. ఈయన పదోన్నతిని పునఃపరిశీలించిన డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ చిత్తూరు శానిటరీ ఇన్‌స్పెక్టర్‌గా రివర్షన్ ఇచ్చింది. కాగా సూళ్లూరుపేట మేనేజర్ శ్రీనివాస్‌కు అక్కడ కమిషనర్‌గా అదనపు బాధ్యతలు అప్పగించింది.



తిరుమల ఘాట్‌లో అదుపుతప్పిన కారు

- నలుగురికి స్వల్పగాయాలు

తిరుమల, ఏప్రిల్30(ఆంధ్రజ్యోతి): తిరుమల మొదటి ఘాట్‌లో బుధవారం ఓ వాహనం కల్వర్టు గుంతలోకి దూసుకుపోయింది. చిత్తూరుకు చెందిన భాస్కర్ బుధవారం కుటుంబ సభ్యులతో కలిసి తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. రాత్రి 8 గంటలకు కారులో తిరుగు ప్రయాణమయ్యారు. ఎస్ఎస్ టెంపుల్ వద్ద మలుపులో వాహనం అదుపుతప్పి కల్వర్ట్ గుంతలోకి దూసుకుపోయింది. కారులోని నలుగురు స్వల్పగాయాలతో బయటపడ్డారు.

బంగారు కొనుగోళ్ల సందడి



- గతేడాది 'అక్షయ తృతీయ'తో పోలిస్తే సగం తగ్గిన అమ్మకాలు

తిరుపతి(కల్చరల్), ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి): అక్షయ తృతీయను పురస్కరించుకుని బుధవారం జిల్లాలోని బంగారు దుకాణాల వద్ద సందడి నెలకొంది. బంగారు ధర పెరిగడంతో కొన్ని రోజులుగా బంగారు కొనుగోళ్లు లేక వ్యాపారుల్లో ఆందోళన నెలకొంది. దీంతో కొందరు ప్రత్యేక ఆఫర్లు ప్రకటించారు. ఇక, అక్షయ తృతీయ సందర్భంగా తిరుపతిలోని బంగారు దుకాణాల్లో రూ.5 కోట్ల నుంచి రూ.6 కోట్ల వ్యాపారం జరిగిందని తిరుపతి గోల్డ్ అండ్ జ్యువెలర్ మర్చంట్ అసోసియేషన్ తెలిపింది. గతేడాదితో పోలిస్తే 50 శాతం వ్యాపారమే జరిగిందని పేర్కొంది.



'మాంగల్యపూజ' అంటూ ముంచేస్తాడు

- తిరుమలలో మహిళల బంగారు కొట్టేసిన మాయగాడి అరెస్టు



మురుగన్ నాగరాజు

తిరుమల, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): 'పుణ్య పుష్కరిణిలో మునిగి రండి. ఆలయం ముందు మాంగల్య పూజ చేస్తాం. మీ భర్తకీ, కుటుంబానికీ మేలు జరుగుతుంది' అని తిరుమలకు వచ్చిన భక్తులను నమ్మించి బంగారంతో ఉడాయించే ఒక ఘరానా మాయగాడిని తిరుమల పోలీసులు బుధవారం వలపన్ని పట్టుకున్నారు. టీటీడీ ఉద్యోగినని చెబుతూ ఇప్పటికే ఇతడు రూ.13 లక్షల విలువ చేసే బంగారు ఆభరణాలు కొట్టేసినట్లుగా గుర్తించారు. మదురైకి చెందిన మురుగన్ నాగరాజు అలియాస్ శంకర్‌రావు లీలలు తెలుసుకున్న పోలీసులు నివ్వెరపోయారు. తిరుమల ఆలయ పరిసరాల్లో భక్తిపారవశ్యంలో మునిగి కనిపించే వారిని మురుగన్ ఎంపిక చేసుకుంటాడు. టీటీడీలో పని చేస్తున్నానంటూ పరిచయం చేసుకుంటాడు. తిరుమల క్షేత్ర పవిత్రత గురించి గొప్పగా చెప్పి ఆలయం ముందు మాంగల్యపూజ చేయించుకుంటే భార్యాభర్తల బంధం గట్టిగా ఉంటుందని నమ్మిస్తాడు. దుకాణాల వద్దకు తీసుకెళ్లి మట్టి గాజులు కొనిస్తాడు. ఒంటిమీదున్న బంగారు ఆభరణాలు తీసేసి.. పుష్కరిణిలో స్నానం చేసి ఆలయం ముందుకొస్తే మాంగల్యపూజ చేస్తామని నమ్మిస్తాడు. అలా పుష్కరిణి స్నానానికి వెళ్లే భక్తుల నుంచి బంగారు ఆభరణాలు తీసుకుని, పూజకు ఏర్పాట్లు చేస్తానంటూ ఉడాయిస్తాడు. ఇలా మార్చి 29న 40 గ్రాముల బంగారు మాంగళసూత్రం, లక్ష్మీడాలర్ చైన్, సెల్‌ఫోన్లు కొట్టేశాడు. మార్చి14న తాను టీటీడీ విజిలెన్స్, అడ్మినిస్ట్రేషన్ ఆఫీస్‌లో పనిచేస్తానని చెప్పి కోయంబత్తూరుకు చెందిన శరణ్యను నమ్మించాడు. 80 గ్రాముల బంగారు నగలు తీసుకుని ఆమెను పుష్కరిణిలో మునిగి రమ్మని పంపి పరారయ్యాడు. ఇదేనెల 18న తిరువళ్లూరుకు చెందిన లక్ష్మి నుంచి 12 గ్రాముల బంగారు గొలుసుతో మాయమైపోయాడు. భక్తుల ఫిర్యాదులతో తిరుమల వన్‌టౌన్ ఎస్‌ఐలు చలపతి, రమేష్‌బాబు ప్రత్యేక బృందంగా ఏర్పడి మురుగన్ కోసం గాలింపు ప్రారంభించారు. చెన్నై, మదురై, పుదుచ్చేరి నగరాల్లో క్రైం స్టేషన్లను సందర్శించి పాత రికార్డులను పరిశీలించగా ఇతడి వివరాలు వెలుగులోకి వచ్చాయి. మురుగన్ నాగరాజుపై ఏపీ, తమిళనాడుల్లో 20కిపైగా కేసులున్నట్టు వెల్లడైంది. సాకేంతిక పరిజ్ఞానం సాయంతో ఆ మాయగాడిని అరెస్ట్ చేసి, 132 గ్రాముల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. మురుగన్ నాగరాజు అలియాస్ శంకర్‌రావును తిరుపతి కోర్టులో హాజరు పరచగా రిమాండు విధించారు.

నమ్మించి.. హతమార్చి

- నగలు, నగదు కోసం మహిళను చంపిన ఐదుగురి అరెస్టు

తిరుపతి(నేరవిభాగం), ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి): అద్దె ఇంటి యజమానితో సఖ్యతగా ఉంటూ.. కుటుంబ సభ్యుల్లా కలిసిపోయారు. చివరకు నగలు, నగదు కోసం ఆమెనే హతమార్చారు. తిరుపతిలో జరిగిన ఈ ఘటనకు సంబంధించి బుధవారం ఐదుగురు నిందితులను అలిపిరి పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి 129 గ్రాముల బంగారు నగలు, రూ.35 వేల నగదు స్వాధీనం చేసుకున్నారు. ఈ వివరాలను తిరుపతి డీఎస్పీ భక్తవత్సలం మీడియాకు వెల్లడించారు. ఆయన తెలిపిన ప్రకారం.. అనంతపురం జిల్లా నల్లమడ మండలం రెడ్డిపల్లికి చెందిన జగదీష్, ఎర్రావారిపాలేనికి చెందిన హర్షిత ను ఇటీవల వివాహం చేసుకున్నాడు. తిరుపతి నగరం రాఘవేంద్రనగర్‌లోని రెండో అంతస్తులో ఇంటిని గతనెలలో అద్దెకు తీసుకున్నారు. అదే భవనంలో నాలుగో అంతస్తులో ఇంటి యజమాని శాంతమ్మ ఉంటున్నారు. గతంలో కువైట్ వెళ్లొచ్చిన ఈమె వడ్డీ వ్యాపారం చేసుకుంటున్నారు. ఇద్దరు కుమారులు, కుమార్తె దూరంగా ఉంటున్నారు. ఈ క్రమంలో జగదీష్, హర్షిత ఆమెతో సఖ్యతగా, నమ్మకంగా ఉంటూ వచ్చారు. ఆమె వద్ద నగలు, డబ్బు కొట్టేయడానికి వీరిద్దరూ కుట్రపన్నారు. దీనికి తన స్నేహితుడైన మైనర్ బాలుడు, అతడి ప్రియురాలు, మరో స్నేహితుడు ముదిగుబ్బకు చెందిన మురళిని జగదీష్ పిలిపించుకున్నాడు. ఈ నెల 10వ తేది అర్ధరాత్రి శాంతమ్మను నిద్రలేపి మాట్లాడుతున్నారు. నిద్ర మత్తులో, ఆదమరుపుగా ఉన్న ఆమెను చున్నీతో గొంతు నులిమి హత్య చేశారు. ఇంట్లోని ఫ్యానుకు చీరతో ఉరేసుకున్నట్లు చేసి ఆత్మహత్యగా చిత్రీకరించారు. ఆమె వద్ద వున్న 129 గ్రాముల బంగారు నగలు, రూ 35 వేలు, రెండు జతల కాలి గొలుసులు తీసుకుని, తమ ఇంటికి వెళ్లారు. 11వ తేది ఉదయం శాంతమ్మ మృతి విషయం బయటకు పొక్కింది. అలిపిరి సీఐ రాంకిషోర్ నేతృత్వంలో ఎస్‌ఐలు నాగార్జునరెడ్డి, లోకేష్‌బాబు, క్రైం పార్టీ ఐడీ పోలీసులు ఘటనా స్థలానికి వెళ్ళి విచారించారు. తొలుత అనుమానాస్పద స్థితిలో మృతిగా కేసు నమోదు చచేశారు. పోస్టుమార్టం నివేదిక వచ్చాక హత్య కేసుగా మార్చారు. నిందితులు తమకేమీ తెలియనట్లుగా నటిస్తూ వచ్చారు. తొలుత మృతురాలి కుటుంబ సభ్యులపై అనుమానంతో విచారించారు. వారి పాత్ర లేనట్లు నిర్ధారణ కావడంతో అద్దెకు ఉంటున్న వారిని విచారించాలని నిర్ణయించారు. అదే రోజు నిందితులు ఇంటికి తాళం వేసుకుని శ్రీకాళహస్తికి వెళ్లారు. సెల్‌ఫోన్లు స్విచ్ ఆఫ్ చేశారు. వారిని అదుపులోకి తీసుకున్న ఈ క్రమంలో చేసుండటంతో పోలీసుల అనుమానం బలపడింది. హర్షిత, జగదీష్ దంపతులను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించడంతో హత్య విషయం బయటపడింది. ఈ ఘటనలో బాలుడు, అతడి ప్రియురాలు, మురళి ప్రమేయం ఉన్నట్లు నిర్ధారణ కావడంతో వారినీ అరెస్టు చేశారు. జగదీష్‌పై ఇప్పటికే ఒక హత్య కేసు ఉండగా, హర్షిత తండ్రి వెంకటరమణపై దాదాపు 17 ఎర్రచందనం కేసులు ఉన్నట్లు అలిపిరి సీఐ రాంకిషోర్ చెప్పారు. ఈ కేసును ఛేదించిన అలిపిరి హెడ్‌కానిస్టేబుల్ రవిరెడ్డి, కానిస్టేబుళ్ళు స్వయం ప్రకాష్, చంద్రశేఖర్‌కు డీఎస్పీ భక్తవత్సలం నగదు రివార్డులు అందచేశారు.



నిందితులతో పాటు బంగారు, నగదు స్వాధీనం చేసుకున్న పోలీసులు

గ్రావెల్ తరలిపోతోంది



మట్టి తరలింపుతో శెట్టిపల్లె భూముల్లో ఏర్పడిన గుంతలు

టిప్పర్ల రాకపోకలతో ఛిద్రమైన రోడ్డు



తిరుపతి అర్బన్, ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి): తిరుపతి నగరం మంగళం-శెట్టిపల్లె రహదారి నుంచి తూర్పుగా వెళ్లే ఎరుకులబాటలోని శెట్టిపల్లె భూముల నుంచి వారం రోజులుగా అర్ధరాత్రి వేళ గ్రావెల్ తరలిపోతోంది. ఐదు టిప్పర్లు, ఒక ఎక్స్‌కవేటర్ సాయంతో మట్టి తరలిస్తున్నారు. ఇప్పటికే ఆ భూముల్లో బావులను తలపించేలా గుంతలు కనిపిస్తున్నాయి. ప్రస్తుతం ఆ భూములు రెవెన్యూ పరిధిలో ఉన్నాయి. త్వరలోనే బాధిత రైతులకు, ఇంటి స్థలాల లబ్ధిదారులకు అప్పగించాల్సి ఉంది. ఈ లోపే అక్రమార్కులు మట్టిని తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. టిప్పర్ల రాకపోకలతో ఆ దారి ఛిద్రమైపోయింది. ఈ విషయమై పలుమార్లు పోలీసులు, రెవెన్యూ అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా దృష్టి సారించకపోతే పరిస్థితి మరింత దిగజారుతుందని అంటున్నారు. దీనిపై తహసీల్దార్ భాగ్యలక్ష్మిని వివరణ కోరగా తక్షణమే నిఘా పెడతామన్నారు.

తిరుపతిలో మూకుమ్మడి గస్తీ



తిరుపతి(నేరవిభాగం), ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): తిరుపతిలో రాత్రి గస్తీ పంథా మారింది. ఇప్పటి వరకు ఆయా పోలీసు స్టేషన్ల పరిధిలో రాత్రి గస్తీ చేసేవారు. ఆకతాయిలు, మందుబాబులు, రౌడీలకు గట్టి హెచ్చరికలు జారీ చేసేలా నగరం పరిధిలోని పోలీసులందరూ ఒకేసారి వాహనాల్లో తిరుగుతూ రాత్రి గస్తీ ముమ్మరం చేయాలని ఎస్పీ హర్షవర్ధనరాజు ఆదేశాలు జారీ చేశారు. ఇందులో భాగంగా బుధవారం రాత్రి నగర వీధుల్లో వివిధ రకాల పోలీసు వాహనాల్లో గస్తీ చేపట్టారు. ఇలా అన్ని వార్డులు, నగర వీధుల్లో తిరుగుతూ రోడ్లపై తిరిగే వారి భరతం పట్టాలని ఎస్పీ ఆదేశించారు. ఇందులో భాగంగా దాదాపు 12 మందిని అదుపులోకి తీసుకుని కౌన్సెలింగ్ ఇచ్చారు.

బంగారు తిరుచ్చిపై కృష్ణపరమాత్ముడి అభయం



తిరుచానూరు, ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి): తిరుచానూరులో కొలువైన రుక్మిణి, సత్య భామ సమేత శ్రీకృష్ణస్వామికి బుధవారం వేడుకగా తిరుచ్చి ఉత్సవం జరిగింది. స్వామి వారి జన్మనక్షత్రం రోహిణి సందర్భంగా ఆల యంలో పూజాది కార్యక్రమాలు నిర్వహిం చారు. ఉత్సవర్లకు అభిషేకం చేశారు. సాయంత్రం ఉభయ దేవేరులతో శ్రీకృష్ణుడు బంగారు తిరుచ్చిపై కొలువుదీరి తిరుమాడ వీధుల్లో ఊరేగుతూ భక్తులను కటాక్షించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఈవో గోవిందరాజన్, ఏఈవో దేవరాజులు, సూపరింటెండెంట్ రమేష్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్, చలపతి, సుభాస్కర్‌నాయుడు, సుబ్బరాయుడు పాల్గొన్నారు.

గజదాడుల నుంచి పంటలను రక్షించండి

పాకాల, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): గానుగపెంట పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో ఐదు రోజులుగా పంటపొలాలపై దాడి చేస్తున్న ఏనుగుల బారి నుంచి రైతులను రక్షిం చాలని గ్రామీణ పేదల సంఘం మండల కన్వీనర్ ప్రభాకర్, కార్యదర్శి భాస్కర్‌లు కోరారు. దనూజవారిపల్లె, గానుగపెంట, చిన్న పాపయ్యగారిపల్లె పరిసరాల్లో వరి, చెరకు, మామిడి, టెంకాయ చెట్లు పొలాలకు ఏర్పాటు చేసిన ఫెన్సింగ్‌ను ధ్వంసం చేశాయన్నారు. రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. అడవి పందుల నుంచి పంటల రక్షణకు అప్పులు చేసి వేసు కున్న ఈ ఫెన్సింగ్‌ను ఏనుగులు నాశనం చేశాయన్నారు. ఏనుగుల దాడిలో పంటలు నష్టపోయిన జి.శ్రీనివాసులు, పి.శివయ్య, సోమశేఖర్, గురుదేవ, బాలగురుస్వామి, మంగమ్మ, మోహన్, జి.రమేష్‌లకు ప్రభుత్వం నష్టపరిహారం అందజేయాలని వారు ఒక ప్రకటనలో కోరారు. గ్రామీణ పేదల సంఘం జిల్లా కమిటీ సభ్యులు బుధవారం గ్రామాల్లో పంటలను పరిశీలించారు.

త్రైత సిద్ధాంత భగవద్గీతపై ప్రచారం



పాకాల, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): త్రైత సిద్ధాంత ప్రబోధ సేవాసమితి హిందూ జ్ఞానవేదిక వికోట, బంగారు పాళ్యం కమిటీ సభ్యులు బుధవారం మండలంలో భగ వద్గీతపై ప్రచారం నిర్వహిం చారు. జయదేవపురం, సామి రెడ్డిపల్లె, తోటపల్లె, భైనపల్లె, కోనపరెడ్డిపల్లె గ్రామాల్లో వారు త్రైత సిద్ధాంత భగవద్గీత గురించి వివరించారు. ఆచార్య ప్రబోధానంద రచించిన గ్రంథాల గురించి వివరించి జ్ఞాన మార్గం అనుసరించాలని కోరారు. కార్యక్రమంలో అశోక్ బాబు, బాలాజీ, సుధీర్, చరణ్, వాణిశ్రీ, ఝాన్సీ, విజయ్, హరి, హేమతేజస్వీ, గౌతమ్, ఉదయ్, సుస్మిత, రాణమ్మ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల భవన నిర్మాణానికి భూమిపూజ



రామచంద్రాపురం, ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠ శాలల అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని మాజీ ఎంపీపీ బిందుమాధవి అన్నారు. అనుపల్లి పంచాయతీ గోకులాపు రంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠ శాల అదనపు తరగతి గదుల నిర్మాణానికి ఆమె భూమిపూజ చేశారు. ఆమె మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేసేందుకు విద్యాశాఖ మంత్రి లోకేష్ కృషి చేస్తున్నారన్నారు. ఎమ్మెల్యే పులివర్తి నాని ప్రత్యేక చొరవతో అదనపు తరగతి గదుల నిర్మా ణానికి రూ.13లక్షలు సర్వశిక్ష అభియాన్ నిధులను మంజూరు చేయించారన్నారు. కార్యక్ర మంలో సర్వశిక్ష అభియాన్ ఇంజనీరింగ్ అధికారి చంద్ర, టీడీపీ నాయకులు విజయ్‌కుమ ర్‌రెడ్డి, జవహర్‌రాయల్, మహేష్, చిట్టిబాబు, మునిరత్నంనాయుడు, ప్రకాష్, నరేష్‌రెడ్డి, రమణారెడ్డి, మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.

అడవుల్లో పచ్చదనాన్ని సంరక్షించుకుందాం



అటవీప్రాంతంలో మొక్కలను నాటుతున్న భరణి

రామచంద్రాపురం, ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి): అడవుల్లో పచ్చదనాన్ని సంరక్షించుకుందా మని చిత్తూరుజిల్లా అటవీశాఖ అధికారి భరణి అన్నారు. కొత్త కండ్రిగ సమీపంలో అటవీప్రాం తంలో ప్రాణయోగ ఆశ్రమ వ్యవస్థాపకుడు కైలాష్ గురుజీ చేపట్టిన మొక్కల కార్యక్రమాన్ని ఆమె బుధవారం ప్రారంభిం చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆశ్రమం సమీప అటవీభూమిలో ప్రాణయోగ ఆశ్రమ నిర్వాహకులు 250 మర్రి, వేప, రావి తదితర మొక్కలను నాటి సంరక్షించడం అభి నందనీయమన్నారు. కార్యక్రమంలో బయోట్రమ్ సీఈవో నరేంద్రన్, ఆశ్రమ వ్యవస్థాప కులు కైలాస్ గురుజీ కుమార్తె కృపాకామాక్షి, ఫారెస్టు రేంజ్ ఆఫీసర్ వెంకటసుబ్బయ్య, డీఆర్వో కరన్ సింగ్, ఫారెస్టు బీట్ ఆఫీసర్ కుమార్, సిబ్బంది పద్మనాభం పాల్గొన్నారు.

ఘనంగా వైఖానస ఆచార్యుల తిరునక్షత్రోత్సవాలు

తిరుమల, ఏప్రిల్30(ఆంధ్రజ్యోతి): వైఖానస ఆచార్యులు భృగుమహర్షి, శ్రీనివాసమఖిల తిరునక్షత్రోత్సవాలు బుధవారం సాయంత్రం తిరుమలలో ఘనంగా జరిగాయి. తిరుమలలోని ఆస్థాన మండపంలో టీటీడీ ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్ట్, వైఖానస దివ్యప్రబంధ ప్రాజెక్ట్, వైఖానస దివ్యసిద్ధాంత వర్ధినిసభ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. వైఖానస ఆగమ పండితులు ప్రభాకరాచార్యులు, వైఖానస దివ్యసిద్ధాంత వర్ధినిసభ అధ్యక్షుడు రాఘవ దీక్షితులు, కార్యదర్శి శ్రీనివాస దీక్షితులు పాల్గొన్నారు.

పోటు వర్కర్స్ సొసైటీ అధ్యక్షుడిగా సునీల్‌కుమార్



సభ్యులకు ధ్రువీకరణ పత్రాల అందజేత

తిరుమల, ఏప్రిల్30 (ఆంధ్రజ్యోతి): వేంకటేశ్వర పోటు వర్కర్స్ లేబర్ కాంట్రాక్ట్ కో-ఆపరేటివ్ సొసైటీ తిరు మల పాలకవర్గ అధ్యక్ష, ఉపాధ్యక్ష, కార్యదర్శిల ఎన్నిక బుధవారం ఏకగ్రీ వంగా జరిగింది. అధ్యక్షుడిగా సునీల్‌కు మార్, ఉపాధ్యక్షుడిగా రామ్‌కుమార్, కార్యదర్శిగా శంకర్‌లను ఎన్నికు న్నారు. తిరుమలలోని ఎస్వీ హైస్కూల్‌లో ఎన్నికల అధికారి వీ సురేష్‌బాబు వీరికి ధ్రువీక రణ పత్రాలను అందజేశారు.

పాఠశాలల గ్రాంట్‌పై వార్షిక ఆడిట్

తిరుపతి రూరల్, ఏప్రిల్30(ఆంధ్రజ్యోతి): డివిజన్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల లకు 2024-25 విద్యాసంవత్సరానికి కేటాయించిన నిధులపై రూరల్ మండల విద్యాశాఖ కార్యాలయంలో బుధవారం వార్షిక ఆడిట్ నిర్వహించారు. 9మండలాల పాఠశాలల హెచ్‌ఎంలు, టీచర్లు రికార్డులను సమర్పించారు. జిల్లా సమగ్రశిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆ ర్డినేటర్ ఆదేశాలమేరకు నిర్వహించిన ఈఆడిట్‌లో అధికారులు పత్రాలను క్షుణ్ణంగా పరిశీ లించారు. సమగ్రశిక్ష ఫైనాన్షియల్ అకౌంట్స్ ఆఫీసర్, ఎంఈవో-1 వి.మహమ్మద్ రఫీ, ఎంఈవో-2 కె.శంకరయ్య, ఎంఐఎస్ కోఆర్డినేటర్ సుబ్బలక్ష్మి, సీఆర్‌టీలు శ్రీహరి, శ్రీరా ములు, త్యాగరాజు, కళ్యాణ్‌కుమార్, రమేష్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

'నీట్'కు పకడ్బందీ ఏర్పాట్లు



మాట్లాడుతున్న డీఆర్వో నరసింహులు

తిరుపతి(కలెక్టరేట్), ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో 4న జరిగే నీట్ యూజీ-2025కు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టినట్లు డీఆర్వో నర సింహులు తెలిపారు. 'నీట్'పై బుధ వారం ఆయన అధికారులతో సమీ క్షించారు. తిరుపతిలో 9, గూడూ రులో ఒక పరీక్షా కేంద్రం ఏర్పాటు చేశామన్నారు. 4,489మంది విద్యా ర్థులు హాజరవుతున్నారని తెలిపారు. మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5గంటల వరకు ఆఫ్‌లైన్ విధానంలో పరీక్ష జరుగుతుందని ఉదయం 11 గంటలకే పరీక్షా కేంద్రంలోకి అనుమతిస్తామన్నారు. అదనపు ఎస్పీ రవి మనోహరాచారిమాట్లాడుతూ పరీక్షా కేంద్రాలు, పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ విధించి కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టామన్నారు. నీట్ సిటీ కోఆర్డినేటర్ హేమంత్ పాండ్య, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

పొలం కంచె విరిచేశారని ఫిర్యాదు

భాకరాపేట, ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి): తన పొలానికి ఉన్న కంచెను విరిచేశారని చిన్న గొట్టిగల్లు మండలం దీన్‌దార్లపల్లె పంచాయతీ మూరేవాండ్లపల్లెకు చెందిన ఈశ్వరయ్య భాకరాపేట పోలీసులకు ఫిర్యాదు చేశాడు. మంగళవారం సుబ్రహ్మణ్యం కుమారుడు పర శురాం అతని కుటుంబసభ్యులు, అనుచరులతో కలిసి కంచె కూసాలను విరిచేశారన్నారు. రాత్రి పూట ఇంటికి వచ్చి కులం పేరుతో దూషించాడన్నారు. తనకు, కుటుంబసభ్యు లకు రక్షణ కల్పించాలని పోలీసులను కోరాడు.

సింహాచలం అప్పన్నకు టీటీడీ పట్టువస్త్రాలు



పట్టువస్త్రాలు తీసుకువెళ్తున్న బీఆర్ నాయుడు

తిరుమల, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): విశాఖపట్నం సమీపంలోని సింహాచలం వరాహ లక్ష్మీనరసింహస్వా మి(అప్పన్న)కి చందనోత్సవం సందర్భంగా టీటీడీ చైర్మ న్ బీఆర్ నాయుడు బుధవారం పట్టువస్త్రాలు సమ ర్పించారు. 1996 నుంచి టీటీడీ తరఫున లక్ష్మీనరసిం హస్వామికి పట్టువస్త్రాలు సమర్పించడం ఆనవాయి తీగా వస్తోంది. అలాగే కంచిలో బుధవారం జరిగిన కంచి కామకోటి పీఠం ఉత్తరాధికారి నియామకానికి టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు హాజరయ్యారు. అన్నవరానికి చెందిన సుబ్రహ్మణ్య గణేష శర్మకు సత్య చంద్రశేఖరేంద్ర సరస్వతి స్వామిగా నామకరణం చేసిన వేడుకకు హాజరై పీఠాధిపతి, ఉత్తరాధికారులకు వస్త్రాలు సమర్పించారు.

శ్రీవారి సర్వదర్శనానికి 9 గంటలు

తిరుమల, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): తిరుమల వేంకటేశ్వరస్వామి దర్శనానికి 9 గంటల సమయం పడుతోంది. బుధవారం సాయంత్రం 5 గంటల వరకు ఉన్న సమాచారం మేరకు వైకుంఠం క్యూకాంప్లెక్స్-2లో 18 కంపార్టుమెంట్లలో సర్వదర్శన భక్తులు, వైకుంఠం క్యూకాంప్లెక్స్-1లో 2 కంపార్టుమెంట్లలో టైంస్లాట్ భక్తులు వేచి ఉన్నారు. సోమవారం హుండీ ఆదాయం రూ.4.35 కోట్లు లభించింది. మంగళవారం శ్రీవారిని 64,263 మంది భక్తులు దర్శించుకున్నారు. 25,019 మంది తలనీలాలు సమర్పించారు.

ద్విచక్ర వాహనం ఢీకొని వ్యక్తి మృతి



మృతి చెందిన సంతోష్‌కుమార్‌రెడ్డి

చంద్రగిరి, ఏప్రిల్ 30(ఆంధ్ర జ్యోతి): ద్విచక్ర వాహనం ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందాడు. పోలీసుల కథనం మేరకు చంద్ర గిరి ఇందిరమ్మ కాల నీకి చెందిన సంతోష్‌కు మార్‌రెడ్డి(48) బెంగ ళూరులో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తున్నాడు. భార్య పిల్లలు, చంద్రగిరి ఇందిరమ్మ కాలనీలో ఉంటున్నారు. వేసవి సెలవులు కావడంతో కుటుంబ సభ్యులను బెంగళూరు తీసుకు వెళ్లాలని భావించాడు. ఈక్రమంలో మంగళవారం ఉదయం 5 గంటలకు చంద్రగిరి జాతీయ రహదారి లోని పెట్రోల్ బంకు వద్ద భార్యాపిల్లలను బెంగ ళూరు బస్సు ఎక్కించాడు. బెంగళూరులో అవసరమ వుతుందని ద్విచక్ర వాహనంపై వస్తానని చెప్పాడు. జాతీయ రహదారి నుంచి సర్వీసు రోడ్డుకు దాటుతుం డగా ద్విచక్ర వాహనం ఢీకొంది. దీంతో సంతోష్‌కుమార్ రెడ్డికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు 108 వాహ నంలో రుయా ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పొట్టేలు, 9 గొర్రెల చోరీ

చంద్రగిరి, ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి): తొండవాడ సమీపంలో మంగళవారం అర్ధరాత్రి గొర్రెల కాపరిపై అర్ధరాత్రి గుర్తు తెలియని దుండగులు కళ్లల్లో కారం చల్లి దాడి చేసి గొర్రెలు చోరీ చేసిన ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. బాధితుడు మురళి ఫిర్యాదు వివరాల మేరకు సుమారు 10 మంది దుండగులు వచ్చారు. వారు తన కళ్లల్లో కారం చల్లి, కర్రతో దాడి చేసి, పొట్టేలు, 9 గొర్రెలు అపహరించుకుపోయారని తెలిపాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వాహనదారులకు రూ.1.22 లక్షల జరిమానా

తిరుమల, ఏప్రిల్30(ఆంధ్రజ్యోతి): తిరుమలలో ట్రాఫిక్ నిబంధనలు పాటించని వాహనదారులకు ట్రాఫిక్, ఆర్టీవో విభాగం అధికారులు జరిమాన విధించారు. బుధవారం పలు ప్రాంతాల్లో అధికారులు నాలుగు బృందాలుగా విడిపోయి ఆకస్మిక దాడులు నిర్వహించారు. పొల్యూషన్, ఫిట్నెస్, రిజిస్ట్రేషన్, డ్రైవింగ్ లైసెన్సులు లేని 24 వాహనాలను సీజ్ చేశారు. వీరికి రూ.1,22,560 జరిమానా విధించారు.

నష్ట పరిహారం అందిస్తాం: ఎఫ్‌ఆర్వో



వెంకటరమణ

ఎర్రావారిపాలెం, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): అడవి జంతువుల దాడిలో పంటను కోల్పోయిన బాధిత రైతులకు నష్ట పరిహారం అందిస్తున్నట్లు ఎఫ్‌ఆర్వో వెంకటరమణ తెలి పారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఏనుగులే కాకుండా అన్ని రకాల అడవిజంతువుల దాడిలో పంటను నష్టపోయినా పరిహారం అందుతుం దని స్పష్టం చేశారు. పంట నష్టానికి సంబంధించి వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారుల ధ్రువీకరణ పత్రాలను రైతు సమర్పించాలన్నారు.

ఉగ్రదాడి బాధాకరం

● శ్రీలంక మాజీ అధ్యక్షుడు నందసేన గోటబయ రాజపక్సే



నందసేన రాజపక్సే

తిరుమల, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): కశ్మీర్‌లోని పహ ల్గాంలో సామాన్యు లపై జరిగిన ఉగ్ర దాడి బాధాకరమని శ్రీలంక మాజీ అధ్య క్షుడు నందసేన గోట బయ రాజపక్సే అన్నారు. తిరుమల శ్రీవారిని బుధవారం కుటుంబ సభ్యులతో కలిసి దర్శిం చుకున్న ఆయన మాట్లాడుతూ, మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాన న్నారు. తీవ్రవాదానికి తాము వ్యతిరేకమని, భారత్‌కు బాసటగా ఉంటామని చెప్పారు.

ఆటాడుకుందాం రండి



నేటి నుంచి వేసవి క్రీడాశిక్షణ శిబిరాలు

ఇన్నాళ్లు చదువుతో కుస్తీ పట్టిన పిల్లలకు ఆటవిడుపు లభించింది. వేసవి సెలవులిచ్చేశారు. సెలవుల్లోనూ చదువులేనా.. అవసరం లేదు.. సమ్మర్ క్యాంపుల్లో ఎంజాయ్ చేయడానికి రండంటూ ఆహ్వానం పలుకుతోంది శాప్. ఆసక్తి ఉన్న క్రీడల్లో ప్రతిభను చాటుకునే అవకాశం కల్పించింది. ఇందుకు మే 1నుంచి 31వరకు వార్షిక వేసవి క్రీడల ఉచిత శిక్షణ శిబిరాలు నిర్వహించనుంది. పట్టణాల్లో 25, గ్రామీణ ప్రాంతాల్లో 25 కేంద్రాల్లో శిబిరాలు నిర్వహించేందుకు ప్రభుత్వం అనుమతినిచ్చింది ఈదిశగా డీఎస్ఏ అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. శ్రీలక్ష్మీకరుణ, వినోద్, శశిధర్, నాగరాజు, చక్రవర్తి, హిందూజ, వి.జి.ప్రేమనాధ్, సాయిసుమతి, యహజాజ్, అశోక్‌రెడ్డి, దీపక్‌ఆకాశ్, మందనానిలను కోచ్‌లుగా నియమించారు.

- తిరుపతి(క్రీడలు), ఆంధ్రజ్యోతి



తిరుపతిలోని మల్టీపర్పస్ స్పోర్ట్స్ ఎరీన



శిబిరాలు ఎక్కడంటే (తిరుపతి పరిధి)...

కేపీరోడ్డులోని ఓల్డ్ ఏజీ కాలేజీ, ఎస్వీయూ మైదానం, శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్, బైరాగిప ట్టెడ చెస్‌కిడ్స్ అకాడమీ, శ్రీదేవి కాంప్లెక్స్ ఫస్ట్‌ఫ్లోర్, కరకంబాడీ రోడ్డు ఆర్‌సీఆర్ ఎంబీఏ కాలేజీ గ్రౌండ్, మంగళం ట్రెండ్స్ పాఠశాల మైదానం, జెన్ మార్షెల్ ఆర్ట్స్ అకాడమీ, జీవకోన పాఠశాల ఆవరణ, ఎన్ఆర్ఐ ఇంగ్లీషుమీడియం స్కూల్, రాక్‌ఫైటర్స్ క్లబ్, గోవిందరాజుల హైస్కూల్, ఎల్‌బిసీ బిల్డింగ్, ఎస్వీయూ క్యాంపస్‌స్కూల్.

మండలాల పరిధి..

శ్రీకాళహస్తి కేవీకే మైదానం, జడ్పీహెచ్ఎస్, ఆర్‌పీబీఎస్ బాయ్స్ జడ్పీహెచ్ఎస్, కోటలోని ఏవీకేఆర్ జడ్పీహెచ్ఎస్, కొత్తపాళెం జడ్పీహెచ్ఎస్, బీఎన్ కండ్రి జడ్పీహైస్కూల్, తిరుచానూరు జడ్పీహైస్కూల్, కిడ్జీ చెస్ అకాడమి, తుమ్మలగుంటలోని కేవీకే స్పోర్ట్స్ కాంప్లెక్స్ పుత్తూరు ఎస్ఆర్ఎస్ ప్రభుత్వ హైస్కూల్, అంగన్‌వాడీ స్కూల్‌గేట్, ఎస్బీఐ టౌన్‌బ్రాంచ్, నాయుడుపేటలోని రైల్వేగ్రౌండ్, జడ్పీ హెచ్ఎస్, పల్లకూరు జడ్పీహెచ్ఎస్, చంద్రగిరి ఎ.రంగంపేటలోని జడ్పీహెచ్ఎస్, ఎస్వీనగర్, నరసింగాపురం, రేణిగుంట వెంకటాపురం సీఆర్‌సీ గ్రౌండ్, జడ్పీహెచ్ఎస్ గర్ల్స్, గూడూరులోని విందూర్ జడ్పీహెచ్ఎస్, వడమాలపేటలోని పొగల కుప్పయ్యగ్రౌండ్, నాగలాపురంలోని పాత జూనియర్ కాలేజీ, తడ జడ్పీహెచ్ఎస్, సూళ్లూరుపేటలోని ప్రభుత్వ హైస్కూల్ మైదానం.

క్రీడాంశాలు ఇవే

బాస్కెట్‌బాల్, ఫుట్‌బాల్, వాలీబాల్, హాకీ, క్రికెట్, జూడో, రెజ్లింగ్, తైక్వాండో, ఫెన్సింగ్, ఆర్చరీ, స్విమ్మింగ్, స్కేటింగ్, బాల్‌బ్యాడ్మింటన్, సాఫ్ట్‌బాల్, బేస్‌బాల్, బాక్సింగ్, షటిల్‌బాడ్మింటన్, రైఫిల్ షూటింగ్, టెన్నిస్, యోగా, చెస్, కరాటే, పికిల్‌బాల్, టెన్నీకాయిట్, ఖోఖో, కబడ్డీ, రగ్బీ ఆటలున్నాయి. ఆయా క్రీడలకు సంబంధించి వారంలో ఒక రోజు పోటీలు నిర్వహించి ప్రతిభ చాటిన క్రీడాకారులను ప్రోత్సాహిస్తారు. చివరి రోజున డీఎస్ఏ ద్వారా సర్టిఫికెట్ అందజేస్తారని డీఎస్‌డీవో సయ్యద్‌సాహెబ్ తెలిపారు.

ఎండకు ఉపశమన చర్యలు

మైదానంలో వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఎలాంటి ప్రమాదాలకు ఆస్కారం లేకుండా మైదానాలను సిద్ధం చేశారు. అందుబాటులో ప్రథమ చికిత్స కేంద్రాన్ని ఉంచుతున్నారు. 2 లేదా 3 క్రీడలను ఎంపిక చేసుకునే వీలుంది. ఉదయం 6-8, సాయంత్రం 5-7గంటల వరకు ఆడవచ్చు. రోజూ దాతల ఆధ్వర్యంలో స్నాక్స్ సమకూర్చనున్నారు. 8నుంచి 14 ఏళ్ల వయసున్న బాలబాలికలు శిబిరాల్లో పాల్గొంటారు. సీనియర్ పీడీ లేవి రాష్ట్రస్థాయి సీనియర్ క్రీడాకారునితో శిక్షణ ఇప్పించనున్నారు.

వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌లో పురుగుల ఆహారం

● ప్రయాణికుల ఆందోళన



తిరుపతి(ఆటోనగర్), ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): తిరుపతి-సికింద్రాబాదు మధ్య నడుస్తున్న వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌లో పురుగులు పట్టిన ఆహారం అందించారని ప్రయాణికులు ఆరోపించారు. తిరుపతి నుంచి బుధవారం మధ్యాహ్నం బయలు దేరిన వందేభారత్ ఎక్స్‌ప్రెస్(20702)లో సి6లో 72 నుంచి 77 వరకు ఉన్న సీట్లలోని ప్రయాణికులకు రాత్రి భోజనం సరఫరా చేయాల్సి ఉంది. రైల్వే సిబ్బంది వారికి ఆహార ప్యాకెట్లు సరఫరా చేశారు. అన్నం పాచిపోయింది. మునక్కాయ తాళింపులో పురుగులున్నట్లు గుర్తించారు. సిబ్బందిని ప్రశ్నిస్తే సరైన సమాధానం చెప్పలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వల్లే ఇలా జరుగుతోందని ఆరోపించారు. వందేభారత్‌లోనే ఇలా ఉంటే మిగిలిన రైళ్ల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. అధికారులు దీనిపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

ఈఎస్ఐలో ఇద్దరు సీఎస్ఎస్‌లకు పదోన్నతి

తిరుపతి(వైద్యం), ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి): రాష్ట్రవ్యాప్తంగా ఈఎస్ఐ ఆస్పత్రుల్లో విధులు నిర్వహిస్తున్న ఏడుగురు సీఎస్ఎస్(సివిల్ సర్జ న్ స్పెషలిస్టు)లకు ఎస్‌జీసీఎస్(స్పెషల్ గ్రేడ్ సివిల్ సర్జన్స్)గా పదోన్నతి కల్పిస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో భాగంగా తిరుపతి ఈఎస్ఐలో సీఎస్ఎస్‌లుగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ కె.శ్రీధర్‌కు ఎస్‌జీసీఎస్‌గా పదోన్నతి కల్పిస్తూ స్థానిక ఆస్పత్రి లోనే కొనసాగాలని ఉత్తర్వులో పేర్కొంది. సీఎస్ఎస్ డాక్టర్ సునీతకు ఎస్‌జీసీఎస్‌గా పదో న్నతి కల్పిస్తూ విశాఖపట్నంకు బదిలీ చేసింది. విజయనగరం ఈఎస్ఐ ఆస్పత్రిలో సీఎస్ఎస్‌గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ రవికుమా ర్‌కు ఎస్‌జీసీఎస్‌గా పదోన్నతి కల్పిస్తూ తిరుప తికి బదిలీ చేసింది.

శాస్త్రోక్తంగా అంకురార్పణ

నారాయణవనం, ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి): టీటీడీ పరిధిలోని నారాయణవనం కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయానికి అనుబంధ ఆలయ మైన మరగదవల్లీ సమేత అగస్త్యేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల అంకురార్పణం శాస్త్రోక్తంగా నిర్వహించారు. బుధవారం ఉదయం స్వామి అమ్మ వార్లకు ప్రత్యేక అలంకరణలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం 5.30 గంటలకు గణపతి ఉత్సవం నిర్వహించి, గ్రామంలో ఊరేగించారు. 6.30 గంటలకు బ్రహ్మోత్సవాల అంకురార్పణ కార్యక్రమం నిర్వహించారు. ఆలయాధికారి నాగరాజు, ఏఈవో రవి పాల్గొన్నారు.

శ్రీవారిని దర్శించుకున్న ఛత్రపతి వారసులు



తిరుమల, ఏప్రిల్ 30 (ఆంధ్ర జ్యోతి): ఛత్రపతి శివాజీ వారసులు యువ రాజ్ సంభాజీరాజే ఛత్రపతి, షహజీ రాజే ఛత్రపతి బుధవారం ఉదయం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయం వెలుపలకు వచ్చిన వీరిని ఛత్రపతి వారసులని తెలుసు కుని పలువురు ఆసక్తిగా చూశారు. మరాఠ భక్తులు దగ్గరకు వెళ్లి మరీ అభివాదం చేశారు. అంతకుముందు ఎంపీ మాగుంట శ్రీనివాసులు, తెలంగాణ ఎమ్మెల్యే రాజా సింగ్ కూడా శ్రీవారిని దర్శించుకున్నారు.

ఎస్వీ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ బాధ్యతల స్వీకరణ

తిరుపతి(వైద్యం), ఏప్రిల్ 30(ఆంధ్ర జ్యోతి): ఎస్వీ వైద్య కళాశాల ప్రిన్సిపాల్‌గా డాక్టర్ జె.రాధ బుధవారం బాధ్యతలు స్వీక రించారు. రుయాస్పత్రిలో అనస్థీషియా విభా గాధిపతిగా విధులు నిర్వహిస్తున్న ఆమెకు పదోన్నతి కల్పిస్తూ ఎస్వీ వైద్య కళాశాల ప్రిన్సిపల్‌గా నియమిస్తూ మంగళవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటి వరకు ప్రిన్సిపాల్‌గా విధులు నిర్వహించిన డాక్టర్ చంద్రశేఖరన్ బుధవారం ఉద్యోగ విర మణ చేయడంతో కళాశాలలోని సిబ్బంది, అధ్యాపకులు ఆయన్ను ఘనంగా సన్మానించి, వీడ్కోలు పలికారు. అనంతరం ఆయన డాక్టర్ రాధకు బాధ్యతలు అప్పగించారు.

కొన్ని కంపెనీల మందులే ఎందుకు?

● పూర్తి వివరాలతో కౌంటర్ వేయండి
● టీటీడీకి హైకోర్టు ఆదేశం
● దేవస్థానం అధీనంలోని ఆసుపత్రులకు మందుల కొనుగోలు ప్రక్రియపై పిల్
● జూన్‌కు వాయిదా వేసిన ధర్మాసనం

అమరావతి, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): టీటీడీ పరిధిలోని ఆసుపత్రుల్లో వినియోగానికి అవసరమైన మందులు, సర్జికల్, ల్యాబ్ ఉపకర ణాల సరఫరా టెండర్లలో పాల్గొనేందుకు కేవలం కొద్ది కంపెనీలకే ప్రాధాన్యం ఇవ్వడంపై వివరణ ఇవ్వాలని టీటీడీని హైకోర్టు ఆదేశిం చింది. ఈ వ్యవహారంపై పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని వ్యాజ్యంలో ప్రతివా దులుగా ఉన్న దేవదాయ శాఖ ముఖ్య కార్య దర్శి, టీటీడీ ఈవో, టీటీడీ సెంట్రల్ డ్రగ్ స్టోర్ సీనియర్ మెడికల్ ఆఫీసర్‌కు నోటీసులు జారీ చేసింది. టెండర్ ప్రక్రియపై స్టే విధించేందుకు నిరాకరించింది. టెండర్ ప్రక్రియ కొనసాగించవ చ్చని, వాటి ఖరారు కోర్టు ఇచ్చే తుది తీర్పుకి లోబడి ఉంటుందని ధర్మాసనం తేల్చిచెప్పింది. విచారణను జూన్‌కి వాయిదా వేసింది. ఈ మేరకు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్, చీమలపాటి రవితో కూడిన ధర్మాసనం బుధవారం ఉత్తర్వులు ఇచ్చింది. టీటీడీ పరిధిలోని ఆసుపత్రులలో వినియోగా నికి అవసరమైన మందులు, సర్జికల్, ల్యాబ్ ఉపకరణాల సరఫరా కోసం ఇచ్చిన టెండర్ నోటిఫికేషన్‌లో సెంట్రల్ డ్రగ్ స్టోర్ సీనియర్ మెడికల్ ఆఫీసర్ కేవలం కొన్ని బ్రాండెడ్ కంపె నీలకే ప్రాధాన్యం ఇచ్చారు. దానిని సవాల్ చేస్తూ నంద్యాల జిల్లాకు చెందిన ప్రజా పరిర క్షణ సమితి అధ్యక్షుడు బలరాముడు హైకో ర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. న్యాయవాది ఎంవీ ప్రసాద్ వాదనలు వినిపించారు. 'టీటీడీ పిలిచిన టెండర్లలో కేవలం కొన్ని బ్రాండ్లకే ప్రాధాన్యమిచ్చారు. అన్ని కంపెనీలకు అవకాశం కల్పించడం వల్ల తక్కువ ఖర్చుతో నాణ్యమైన మందులు పొందవచ్చు' అని వివరించారు. దీనిని పరిగణలోకి తీసు కున్న ధర్మాసనం పై ఉత్తర్వులు జారీ చేసింది.

తలకోన సౌత్ బీట్ పరిధిలో జంట ఏనుగులు

● అప్రమత్తంగా ఉండాలని అధికారుల సూచన

ఎర్రావారిపాలెం, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): తలకోన సౌత్ బీట్ పరిధిలో జంట ఏనుగులు సంచరిస్తున్నాయని డ్రోన్ నిఘా ద్వారా గుర్తించినట్లు ఏటీఎఫ్ (ఎలిఫెంట్ టాస్క్ ఫోర్స్) అధికారులు బుధవారం తెలిపారు. మంద కంటే ఒంటరి,జంట, తల్లీపిల్ల ఏనుగు లతోనే ప్రమాదమని చామల రేంజ్ ఆఫీసర్ వెంకటరమణ చెప్పారు. జంట ఏనుగులు సంచరిస్తున్న క్రమంలో చింతగుంట పంచా యతీలోని పచార్లవాండ్లపల్లె, మాలపల్లె, చిన్న రామాపురం,సుబ్బరామాపురం, తురక పల్లె పసుపులేటివారిపల్లె, ఈడిగపల్లె రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు. నెరబైలు పంచాయతీలో ఊటబావులపల్లె, పులుబోను పల్లె ప్రాంతాల్లో కూడా ఇవి సంచరించే అవ కాశముందన్నారు.

ఏటీఎఫ్‌కు పవన్ ప్రశంస : చింతగుంట పంచాయతీ సుబ్బరామాపురానికి చెందిన రైతు ఈశ్వరయ్యను బావి నుంచి బయ టకు తీసి రక్షించిన భాకరాపేట ఫారెస్ట్ రేంజ్ ఏటీఎఫ్ సిబ్బందిని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఒక ప్రకటనలో ప్రశంసించారు. ఏను గులొస్తున్నాయనే వదంతి విని మంగళవారం రాత్రి ఈశ్వరయ్య పరుగున వెళ్లి బావిలో పడి పోయిన విషయం తెలిసిందే. ఏటీఎఫ్ సిబ్బంది అతని పెంపుడు కుక్క అరుపులు విని బావిలో ఈశ్వరయ్యను గుర్తించి రక్షిం చారు. అటవీశాఖ మంత్రి పవన్ రేంజ్ ఆఫీసర్ వెంకటరమణ ఆధ్వర్యంలోని ఏటీఎఫ్ అధికారులను,సిబ్బందిని ప్రశంసించారు.



శ్రీవారిని దర్శించుకున్న ఛత్రపతి వారసులు

ఛత్రపతి శివాజీ వారసులు యువరాజ్ సంభాజీరాజే ఛత్రపతి, షహజీరాజే ఛత్రపతి బుధవారం ఉదయం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయం వెలుపలకు వచ్చిన వీరిని ఛత్రపతి వారసులని తెలుసుకుని పలువురు ఆసక్తిగా చూశారు. ప్రత్యేకించి మరాఠ భక్తులు దగ్గరకు వెళ్లి మరీ అభివాదం చేశారు. కాగా, అంతకుముందు ఎంపీ మాగుంట శ్రీనివాసులు, తెలంగాణ ఎమ్మెల్యే రాజా సింగ్ కూడా శ్రీవారిని దర్శించుకున్నారు.

- తిరుమల, ఆంధ్రజ్యోతి

→ యువరాజ్ సంభాజీరాజే, షహజీరాజే



సింహాచలం అప్పన్నకు టీటీడీ పట్టువస్త్రాలు

తిరుమల, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): విశాఖపట్నం సమీపంలోని సింహాచలం వరాహ లక్ష్మీనరసింహస్వామి(అప్పన్న)కి చందనోత్సవం సందర్భంగా టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు బుధవారం పట్టువస్త్రాలు సమర్పించారు. 1996 నుంచి టీటీడీ తరఫున లక్ష్మీనరసింహ స్వామికి పట్టువస్త్రాలు సమర్పించడం ఆనవాయితీగా వస్తోంది.

తాతయ్యగుంట గంగమ్మ హుండీ ఆదాయం రూ.13లక్షలు

తిరుపతి(కల్చరల్), ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి): తాతయ్యగుంట గంగమ్మ ఆలయంలో బుధవారం పరకామణి నిర్వహించారు. భక్తులు సమర్పించిన కానుకలు రూ.13,50,612 వచ్చినట్లు ఈవో జయకుమార్ తెలిపారు. 43 రోజులకు గాను ఈ మొత్తం వచ్చినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షణాధికారి ఫణిరాజసేయన, పోలీసులు, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.


సర్వదర్శనానికి 9 గంటలు

తిరుమల వేంకటేశ్వరస్వామి దర్శనానికి 9 గంటల సమయం పడుతోంది. బుధవారం సాయంత్రం 5 గంటల వరకు ఉన్న సమాచారం మేరకు వైకుంఠం క్యూకాంప్లెక్స్2లో 18 కంపార్టుమెంట్లలో సర్వదర్శన భక్తులు, వైకుంఠం క్యూకాంప్లెక్స్1లో 2 కంపార్టుమెంట్లలో టైంస్లాట్ భక్తులు వేచి ఉన్నారు.

సోమవారం హుండీ ఆదాయం : రూ.4.35 కోట్లు

మంగళవారం శ్రీవారిని దర్శించుకున్న భక్తులు : 64,263

తలనీలాలు సమర్పించినవారు : 25,019



ఆటాడుకుందాం రండి



నేటి నుంచి వేసవి క్రీడాశిక్షణ శిబిరాలు

ఇన్నాళ్లూ చదువుతో కుస్తీ పట్టిన పిల్లలకు ఆటవిడుపు లభించింది. వేసవి సెలవులిచ్చేశారు. సెలవుల్లోనూ చదువులేనా.. అవసరం లేదు.. సమ్మర్ క్యాంపుల్లో ఎంజాయ్ చేయడానికి రండంటూ ఆహ్వానం పలుకుతోంది శాప్. ఆసక్తి ఉన్న క్రీడల్లో ప్రతిభను చాటుకునే అవకాశం కల్పించింది. ఇందుకు మే 1నుంచి 31వరకు వార్షిక వేసవి క్రీడల ఉచిత శిక్షణ శిబిరాలు నిర్వహించనుంది. పట్టణాల్లో 25, గ్రామీణ ప్రాంతాల్లో 25 కేంద్రాల్లో శిబిరాలు నిర్వహించేందుకు ప్రభుత్వం అనుమతినిచ్చింది ఈదిశగా డీఎస్ఏ అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. శ్రీలక్ష్మీకరుణ, వినోద్, శశిధర్, నాగరాజు, చక్రవర్తి, హిందూజ, వి.జి.ప్రేమనాథ్, సాయిసుమతి, యహజాజ్, అశోక్‌రెడ్డి, దీపక్‌ఆకాశ్, మందనానిలను కోచ్‌లుగా నియమించారు.

- తిరుపతి(క్రీడలు), ఆంధ్రజ్యోతి



తిరుపతిలోని మల్టీపర్పస్ స్పోర్ట్స్ ఎరీన



శిబిరాలు ఎక్కడంటే (తిరుపతి పరిధి)...

కేపీరోడ్డులోని ఓల్డ్ ఏజీ కాలేజీ, ఎస్వీయూ మైదానం, శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్, బైరాగిపట్టెడ చెస్‌కిడ్స్ అకాడమీ, శ్రీదేవి కాంప్లెక్స్ ఫస్ట్‌ఫ్లోర్, కరకంబాడీ రోడ్డు ఆర్‌సీఆర్ ఎంబీఏ కాలేజీ గ్రౌండ్, మంగళం ట్రెండ్స్ పాఠశాల మైదానం, జెన్ మార్షెల్ ఆర్ట్స్ అకాడమీ, జీవకోన పాఠశాల ఆవరణ, ఎస్ఆర్ఐ ఇంగ్లీషుమీడియం స్కూల్, రాక్‌ఫైటర్స్ క్లబ్, గోవిందరాజుల హైస్కూల్, ఎల్ఐసీ బిల్డింగ్, ఎస్వీయూ క్యాంపస్‌స్కూల్.

మండలాల పరిధి..

శ్రీకాళహస్తి కేవీకే మైదానం, జడ్పీహెచ్ఎస్, ఆర్‌పీబీఎస్ బాయ్స్ జడ్పీహెచ్ఎస్, కోటలోని ఏవీకేఆర్ జడ్పీహెచ్ఎస్, కొత్తపాళెం జడ్పీహెచ్ఎస్, బీఎన్ కండ్రి జడ్పీహైస్కూల్, తిరుచానూరు జడ్పీహైస్కూల్, కిడ్డీ చెస్ అకాడమి, తుమ్మలగుంటలోని కేవీకే స్పోర్ట్స్ కాంప్లెక్స్, పుత్తూరు ఎస్ఆర్ఎస్ ప్రభుత్వ హైస్కూల్, అంగన్‌వాడీ స్కూల్‌గేట్, ఎస్బీఐ టౌన్‌బ్రాంచ్, నాయుడుపేటలోని రైల్వేగ్రౌండ్, జడ్పీహెచ్ఎస్, పల్లకూరు జడ్పీహెచ్ఎస్, చంద్రగిరి ఎ.రంగంపేటలోని జడ్పీహెచ్ఎస్, ఎస్వీనగర్, నరసింగాపురం, రేణిగుంట వెంకటాపురం సీఆర్‌సీ గ్రౌండ్, జడ్పీహెచ్ఎస్ గర్ల్స్, గూడూరులోని విందూర్ జడ్పీహెచ్ఎస్, వడమాలపేటలోని పొగల కుప్పయ్యగ్రౌండ్, నాగలాపురంలోని పాత జూనియర్ కాలేజీ, తడ జడ్పీహెచ్ఎస్, సూళ్లూరుపేటలోని ప్రభుత్వ హైస్కూల్ మైదానం.

క్రీడాంశాలు ఇవే

బాస్కెట్‌బాల్, ఫుట్‌బాల్, వాలీబాల్, హాకీ, క్రికెట్, జూడో, రెజ్లింగ్, తైక్వాండో, ఫెన్సింగ్, ఆర్చరీ, స్విమ్మింగ్, స్కేటింగ్, బాల్‌బ్యాడ్మింటన్, సాఫ్ట్‌బాల్, బేస్‌బాల్, బాక్సింగ్, షటిల్‌బాడ్మింటన్, రైఫిల్ షూటింగ్, టెన్నిస్, యోగా, చెస్, కరాటే, పికిల్‌బాల్, టెన్నీకాయిట్, ఖోఖో, కబడ్డీ, రగ్బీ ఆటలున్నాయి. ఆయా క్రీడలకు సంబంధించి వారంలో ఒక రోజు పోటీలు నిర్వహించి ప్రతిభ చాటిన క్రీడాకారులను ప్రోత్సాహిస్తారు. చివరి రోజున డీఎస్‌ఏ ద్వారా సర్టిఫికెట్ అందజేస్తారని డీఎస్‌డీవో సయ్యద్‌సాహెబ్ తెలిపారు.

ఎండకు ఉపశమన చర్యలు

మైదానంలో వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఎలాంటి ప్రమాదాలకు ఆస్కారం లేకుండా మైదానాలను సిద్ధం చేశారు. అందుబాటులో ప్రథమ చికిత్స కేంద్రాన్ని ఉంచుతున్నారు. 2 లేదా 3 క్రీడలను ఎంపిక చేసుకునే వీలుంది. ఉదయం 6-8, సాయంత్రం 5-7గంటల వరకు ఆడవచ్చు. రోజూ దాతల ఆధ్వర్యంలో స్నాక్స్ సమకూర్చనున్నారు. 8నుంచి 14 ఏళ్ల వయసున్న బాలబాలికలు శిబిరాల్లో పాల్గొంటారు. సీనియర్ పీడీ లేదా రాష్ట్రస్థాయి సీనియర్ క్రీడాకారునితో శిక్షణ ఇప్పించనున్నారు.

రూ.379.8 కోట్లతో జడ్పీ బడ్జెట్

నెల్లూరు (జడ్పీ), ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): ఈ ఏడాది (2025-26) జిల్లా పరిషత్ బడ్జెట్‌ను బుధవారం సభ్యులంతా ఏకగ్రవంగా ఆమోదించారు. చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జడ్పీ సమావేశ మందిరంలో జరిగింది. ఈ సందర్భంగా ఈ ఏడాది బడ్జెట్‌ను అధికారులు సభముందు ప్రవేశపెట్టారు. ఈఏడాదికి రూ.10.86 కోట్ల మిగులుతో రూ.379.80 కోట్ల అంచనాలతో బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఇందుకు చైర్‌పర్సన్‌తోసహా సభ్యులంతా ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. జడ్పీ, పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్ విభాగాలకు సంబంధించి 2023-24 సంవత్సరం రూ.207.15 కోట్లు రాబడి ఉండగా, రూ.198.24 కోట్లు వ్యయమైందని, 2024-25 ఏడాదికి రాబడి రూ.374.44 కోట్లు కాగా, రూ.297.41 కోట్లు ఖర్చు అయిందని, 2025-26 ఏడాదికి రూ.379.8 కోట్లు రాబడి రానున్నదని, రూ.368.93 కోట్లు వ్యయం కానున్నదని బడ్జెట్‌లో పొందుపరచగా, సభ్యులంతా ఆమోదం తెలిపారు. ఇందులో జడ్పీ సాధారణ నిధులు రూ.46.14 కోట్లు వచ్చే అవకాశం ఉండగా, అందులో రూ.45.56 కోట్లు వ్యయం అవుతుందని బడ్జెట్‌లో చూపారు. అలాగే పంచాయతీరాజ్‌శాఖ ద్వారా రూ.231.69 కోట్లు రాబడి ఉంటుందని, ఇందులో అభివృద్ధి పనులకు రూ.223.94 కోట్లు ఖర్చు చేస్తామని చూపారు. గ్రామీణ నీటిసరఫరాశాఖ ద్వారా రూ.101.95 కోట్లు రాబడి ఉంటుందని, ఇందులో తాగునీటి సరఫరా నిర్వహణకు రూ.99.42 కోట్లు ఖర్చు చేయాల్సి ఉంటుందని బడ్జెట్‌లో చూపారు. మొత్తంగా రూ.379.8 కోట్లు రాబడి ఈఏడాది ఉంటుందని, అందులో రూ.368.93 కోట్లు ఖర్చు అవుతుందని బడ్జెట్ అంచనాల్లో చూపారు.



జడ్పీ సమావేశంలో మాట్లాడుతున్న చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, వేదికపై జడ్పీ సీఈవో, డీఆర్వోలు

ఎంపీటీసీని అనర్హురాలిగా ప్రకటించడం తగదు

నాయుడుపేట ఎంపీపీ ధనలక్ష్మి మాట్లాడుతూ వెంకటగిరికి చెందిన ఓ మహిళా ఎంపీటీసీ మూడు సమావేశాలకు హాజరుకాలేదని, ఆమెను అనర్హురాలిగా ప్రకటిస్తూ ఎంపీడీవో నిర్ణయం తీసుకున్నారన్నారు. ఆరోగ్యం బాగాలేక రాలేకపోయానని ఎంపీటీసీ సంజాయిషీ ఇచ్చినా ఆమెను అనర్హురాలిగా ప్రకటించడం సరికాదని, ఆమెకు మరో అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో విద్యారమ, నెల్లూరు, తిరుపతి డీఆర్వోలు ఉదయభాస్కర్, నరసింహులు పాల్గొన్నారు.

తాగునీటిని విడుదల చేసినందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు

గూడూరు, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): వాకాడు మండలం దుగరాజపట్నం పంచాయతి కొండూరు పాళెం గ్రామానికి జలజీవన్ మిషన్ ద్వారా నిర్మించిన ఓవర్‌హెడ్ ట్యాంకు నుంచి తాగునీటిని విడుదల చేసినందుకు ప్రభుత్వానికి, ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులకు ధన్యవాదాలు తెలుపుతున్నామని ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్‌చక్రవర్తి తెలిపారు. బుధవారం నెల్లూరులో ఉమ్మడి నెల్లూరు జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. చిట్టమూరు మండలంలోని గునపాడు, గునపాటి పాళెం చెరువుకట్టల అభివృద్ధికి చెరువులో పూడిక తీసేందుకు మే నెలలో పనులు ప్రారంభించి త్వరితగతిన పూర్తిచేసి రైతులకు మేలు కలిగేలా చూడాలని ఇరిగేషన్ అధికారులను కోరామన్నారు.

కోట జడ్జి బదిలీ

కోట, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి) : కోటలోని జూనియర్ సివిల్ జడి సీహెచ్ భరత్‌కమల్ కడప జిల్లా లక్కిరెడ్డిపల్లి జూనియర్ సివిల్ జడ్జికోర్టుకు బదిలీ కావడంతో న్యాయవాదులు ఆయనకు ఘనంగా వీడ్కోలు పలికారు. జడ్జి దంపతులను ఏపీపీ స్వాతి, న్యాయవాదులు మెమెంటోలతో సత్కరించారు.

బార్ అసోసియేషన్ సభ్యులకు అభినందన

కోట, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి) : కోటలోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో బుధవారం కోట బార్ అసోసియేషన్ నాయకులకు అభినందన కార్యక్రమం జరిగింది. ఇటీవల కోట జూనియర్ సివిల్ జడ్జి కోర్టు బార్ అసోసియేషన్ ఎన్నికలు జరిగి నూతన కమిటీ ఏర్పాటైంది. ఈ నేపథ్యంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నాయకులు మీజూరు మాధవ్, భూపతి మోహన్‌సాయి, అశోక్, పోలయ్య, కేశవులు, బార్ నూతన కమిటీ సభ్యులైన మధుసూదన్‌రావు, పుచ్చకాయల మోహన్‌లతో పాటు పలువురిని అభినందించారు.



బార్ అసోసియేషన్‌ను అభినందిస్తున్న వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నాయకులు

వేధింపులు తాళలేక వివాహిత ఆత్మహత్య

డక్కిలి, ఏప్రిల్ 30 : (ఆంధ్రజ్యోతి) : లైంగిక వేధింపులు తాళలేక వివాహిత ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటన మండలంలోని పాతనాలపాడు నక్కల కాలనీలో చోటుచేసుకుంది. ఎస్ఐ శివశంకర్ కథనం ప్రకారం..పాతనాలపాడు నక్కల కాలనీకి చెందిన జితేష్, కరిష్మా అలియాస్ చిత్ర దంపతులు. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఇటీవల అదేకాలనీకి చెందిన డబ్బా రూపేష్ తరుచూ కరిష్మతో అసభ్యంగా ప్రవర్తిస్తూ వేధించేవాడు. ఇంట్లో తెలిస్తే భర్త అనుమాని స్తాడనే భయంతో ఆమె బుధవారం ఇంట్లో ఫ్యాన్‌కు ఉరేసుకుంది. భర్త జితేష్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. మృతదేహన్ని వెంకటగిరి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

హక్కులను తెలుసుకోవాలి

కోట, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని చెందోడులోని నీలగిరి సంఘం గిరిజన కాలనీలో బుధవారం పౌర హక్కుల దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా డిప్యూటీ తహసీల్దార్ అజ్మతుల్లాఖాన్‌తో పాటు పలువురు అధికారులు పౌరహక్కులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వార్డెన్ ఉషారాణి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ అరవింద్, ఆర్ఐ ప్రసాద్, వీఆర్‌ఓ గౌతమి పాల్గొన్నారు.

గూడూరు అర్బన్: రాజ్యాంగం కల్పించిన హక్కులపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగివుండాలని డీఎస్పీ గీతాకుమారి అన్నారు. బుధవారం మండలంలోని కొమ్మనేటూరు గ్రామంలో మానవ హక్కులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు చంద్రశేఖర్, ఎస్ఐ మనోజ్ కుమార్, అట్రాసిటీ కమిటీ సభ్యుడు పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

డక్కిలి: ప్రతి పౌరుడు తమకు హక్కులను విధిగా తెలుసుకోవాలని తహసీల్దార్ శ్రీనివాసులు అన్నారు. మండలంలోని లింగసముద్రం గిరిజనవాడలో పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. గిరిజనులు తమకున్న హక్కులను తెలుసుకుని ప్రభుత్వ ఫలాలు అందుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరూ అక్షరాస్యత సాధించాలని, చదువుతోనే మార్పు సాధ్యమని ఎస్ఐ శివశంకర్ అన్నారు. ఎంఈవో జగదీష్ బాబు, హౌసింగ్ వర్క్ఇన్‌స్పెక్టర్ అశోక్ పాల్గొన్నారు.

వైసీపీ ఎంపీటీసీ రాజీనామా

ఓజిలి, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి) : ఓజిలి మండలం అత్తివరం ఎంపీటీసీ సభ్యులు కలపాటి శేఖర్ వైసీపీకి రాజీనామా చేశారు. గత ఎంపీటీసీ ఎన్నికల్లో అత్తివరం ఎంపీటీసీ స్థానం నుంచి ఆయన వైసీపీ అభ్యర్థిగా 2021లో జరిగిన ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్ని కయ్యారు. ఎంపీపీ ఎన్నిక క్రమంలో చోటు చేసుకున్న పరిణామాలతో ఆయనతోపాటు మరికొందరు ఎంపీటీసీలు పార్టీలో అంటీముట్టనట్లు వ్యవహరిస్తూ వచ్చారు. ఎంపీటీసీ శేఖర్ నాయుడుపేట మండలం మేనకూరుకు చెందిన వైసీపీ రాష్ట్ర అధికారప్రతినిధి కట్టా సుధాకర్ రెడ్డి అనుచరుడు. సుధాకర్‌రెడ్డి పార్టీకి రాజీనామా చేయడంతో ఆయన బాటలో శేఖర్ రాజీనామా చేశారు.



ఎంపీటీసీ శేఖర్

బాలాయపల్లి తహసీల్దార్ బాధ్యతల స్వీకరణ

బాలాయపల్లి, ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి): మండల తహసీల్దార్‌గా విజయలక్ష్మి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈమె చిట్టమూరులో డీటీగా పనిచేస్తూ ఇక్కడికి వచ్చారు. పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. బాధ్యతలు స్వీకరించిన ఆమెకు ఆర్ఐ శ్రీకాంత్, విఆర్‌ఓలు, సిబ్బంది శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కాగా ఇక్కడి తహసీల్దార్‌గా పనిచేస్తున్న శ్రీనివాసులును గూడూరు సబ్ కలెక్టర్ కార్యాలయానికి బదిలీ చేశారు.

కొడుకుపై తండ్రి కేసు

వెంకటగిరిటౌన్, ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని పాళెంకోట గ్రామానికి చెందిన కుక్కటి శంకరయ్యకు ఐదుగురు కొడుకులు ఉండగా వారిలో మూడవ కుమారుడు గోపీ, కోడలు రజిత తనను చూసుకోవడం లేదని బుధవారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సీఐ రమణ, ఎస్ఐ సుబ్బారావు తెలిపారు. గోపి, భార్య రజిత తండ్రి ఉప్పుటూరు మాధవయ్యపై కేసు నమోదు చేశామని తెలిపారు.

వైభవంగా గరుడసేవ

తడ, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వాటంబేడుకుప్పం గ్రామంలోని పంచపాడవ ద్రౌపతి సమేత ధర్మరాజస్వామి దేవస్థానంలో గరుడసేవ నిర్వహించారు. ఆలయ బ్రహ్మోత్సవాల సందర్భంగా బుధవారం ద్రౌపదీ సమేత ధర్మరాజస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గరుడసేవ ఉత్సవాన్ని నిర్వహించారు.

కాలువలో గుర్తుతెలియని మృతదేహం

నాయుడుపేట టౌన్, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని అశోక్‌నగర్‌కు ఆనుకొని ఉన్న కాలువలో గుర్తు తెలియని యువకుడి మృతదేహాన్ని స్థానికులు గుర్తించారు. పోలీసులకు సమాచారం అందించారు. మృతుడు చారలు టీషర్టు, బ్లూ కలర్ లుంగీ ధరించి ఉన్నాడు.

రైలు కింద పడి విద్యార్థి మృతి

దొరవారిసత్రం, ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి): దొరవారిసత్రం రైల్వేస్టేషన్ సమీపంలో బుధవారం ఉదయం రైలు కింద పడి అందలమాల గిరిధర్((18) అనే విద్యార్థి మృతి చెందాడు. మండలంలోని కట్టువపల్లి గ్రామానికి చెందిన అందలమాల సుబ్బయ్య, శాంతి కుమారుడైన గిరిధర్ చిట్టమూరు టిఎంఆర్ కళాశాలలో ఇంటర్ ఉత్తీర్ణత సాధించాడు. పై చదువుల కోసం వేచిచూస్తున్న సమయంలో మంగళవారం రాత్రి ఇంట్లో తల్లిదండ్రులు జులాయి తిరుగుళ్లపై మందలించారు. మనస్తాపానికి గురైన గిరిధర్ బుధవారం ఉదయం స్వగ్రామం నుంచి ద్విచక్ర వాహనంలో దొరవారిసత్రం వచ్చాడు. రైల్వేస్టేషన్‌కు సమీ పంలో రైలు కింద పడి ఆత్మహత్య చేసుకొన్నాడు. స్థానిక రైల్వే సిబ్బంది గుర్తించి సూళ్లూరుపేట రైల్వే పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు అతడి మృతదేహాన్ని సూళ్లూరుపేట ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేశారు.



గిరిధర్ (ఫైల్‌ఫొటో)

వైసీపీని బలోపేతం చేయాలి

వెంకటగిరిటౌన్, ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి): వైసీపీ బలోపేతం దిశగా కార్యకర్త, నాయకులు పనిచేయాలని వైసీపీ వెంకటగిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక ఎన్‌జేఆర్ భవన్‌లో పార్టీ కార్యకర్తలు, నాయకులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ప్రభుత్వం మీద చూపినంత శ్రద్ధ కార్యకర్తలపై చూప లేదన్నారు. రాష్ట్ర విద్యా సంక్షేమ, మౌలిక వసతులు అభివృద్ధి సంస్థ చైర్మన్ యనమల నాగార్జున యాదవ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అంతకుముందు కశ్మీర్‌లోని పెహల్గాం ఉగ్రదాడిలో మృతి చెందిన వారికి నివాళులు అర్పించారు.

ఇంటింటా చెత్త సేకరించాలి

పెళ్లకూరు, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): ప్రతి రోజూ ప్రతి ఇంటి నుంచి క్రమం తప్పకుండా చెత్తను సేకరించాలని జిల్లా పంచాయతీ అధికారి సుశీలాదేవి ఆదేశించారు. బుధవారం మండలంలోని జీలపాటూరు పంచాయతీలో చెత్తతో సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించి గ్రామంలో ఇంటింటా జరుగుతున్న చెత్త సేకరణ తీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డీఎల్పీవో రవీంద్రబాబు, సర్పంచు కందమూడి శివకుమార్, పంచాయతీ కార్యదర్శి శాంతి ఉన్నారు.

పేకాట స్థావరంపై పోలీసుల దాడులు

సూళ్లూరుపేట, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని కోటపోలూరు గ్రామ పొలిమేర పొలాల్లో పేకాట స్థావరం బుధవారం పోలీసులు దాడులు చేశారు. ఎస్ఐ బ్రహ్మనాయుడు తన సిబ్బందితో కూలీల్లా వెళ్లి పేకాట ఆడుతున్న ఆరుగురిని అదుపులోకి తీసుకున్నారు. రూ.9,110 నగదు, నాలుగు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నారు.

చందనాలంకరణలో ఆదిశంకరాచార్యులు

వెంకటగిరిటౌన్, ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని కర్ణకమ్మ వీధిలోని జగద్గురు ఆదిశంకరాచార్య మఠంలో బుధవారం స్వామివారికి చందనాలంకరణ చేసి భక్తులకు దర్శనం కల్పించారు. సాయంత్రం ఆధ్యాత్మిక ప్రవచనం చేశారు. అనంతరం ప్రసాదం పంపిణీ చేశారు.


ఆక్రమణలో పంచాయతీ స్థలం

స్వాధీనం చేసుకోవాలని అధికారులకు టీడీపీ నేత వినతి

పెళ్లకూరు, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): పెళ్లకూరులో పంచాయతీ కోసం కేటాయించిన కోట్లవిలువైన స్థలాన్ని ఓ వ్యక్తి కబ్జా చేశాడని తక్షణమే ఆ స్థలాన్ని స్వాధీనం చేసుకొని పంచాయతీ కార్యకలాపాలకు వినియోగించేలా చర్యలు తీసుకోవాలని టీడీపీ సీనియర్ నాయకులు, స్వర్ణముఖినది ఆనకట్ట ప్రాజెక్ట్ కమిటీ మాజీ చైర్మన్ పేరం రమేష్‌నాయుడు కోరారు. బుధవారం పెళ్లకూరులోని తన నివాసంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. నాయుడుపేట -రేణిగుంట 71వ జాతీయ రహదారి పక్కన మండల కార్యాలయాలకు సమీపంలో పంచాయతీ అనుమతులతో వేసిన ఓ ప్రైవేట్ లేఔట్‌లో సుమారు 4.50 ఎకరాల స్థలాన్ని ప్రజా ప్రయోజనాల కోసం పంచాయతీకి కేటాయించారని గుర్తుచేశారు. అయితే ఆ స్థలాన్ని ఓ వైసీపీ నాయకుడు కబ్జా చేశాడని ఆరోపించారు. ఇప్పటికే మండల, జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో టీడీపీ అధికారంలో ఉన్నప్పటికీ మండలంలోని అధికారులు వైసీపీ నాయకుల అక్రమాలు, భూ కబ్జాల పట్ల వ్యవహరిస్తున్న ఉదాసీనతపై సీఎం, డిప్యూటీ సీఎంలకు ఫిర్యాదు చేస్తానని హెచ్చరించారు.

తాగునీటికి విలవిల

ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లు పంచాయతీల అభివృద్ధికి నిధులు విడుదల చేస్తున్నప్పటికీ పెళ్లకూరు పంచాయతీలో ప్రజలు తాగునీటికి విలవిలలాడుతున్నారని ఆరోపించారు. ఓ పక్క తాగునీటి ఎద్దడి మరో పక్క అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీ వ్యవస్థలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. అధికారులు స్పందించి తాగునీరు, డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పేరం సందీప్‌తేజ ఉన్నారు.



రమేష్ నాయుడు

ప్రతి రైతుకూ న్యాయం చేస్తాం : జేసీ

కోట, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి) : చెన్నై - బెంగళూరు కోస్టల్ కారిడార్‌లో భూములు కోల్పోయిన ప్రతి రైతుకూ పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ అధికారులను సూచించారు. మండల పరిధిలోని కొత్తపట్నం పంచాయతీలోగల శ్రీనివాససత్రం, యమదిన్నెపాళెం, గున్నంపడియ గ్రామాల్లో మంగళవారం జేసీ పర్యటించారు. రైతులు సాగుచేసిన వేరుశెనగ పంటలను పరిశీలించారు. పంచాయతీలోని అసైన్‌మెంట్, డీకేటీ భూముల వివరాలను అడిగి తెలుసుకున్నారు. రోడ్డు విస్తరణ పనుల్లో భూములు కోల్పోయే రైతుల వివరాలపై నివేదికలు తయారు చేయాలని అధికారులకు సూచించారు. ఆయన వెంట తహసీల్దార్ జయజయరావు, వీఆర్‌ఓ వెంకటేశ్వర్లు, సర్వేయర్ గోపిరెడ్డి తదితరులు ఉన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన ర్యాలీ

కోట, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి) : మండల పరిధిలోని గూడలిలో బుధవారం ప్రకృతి వ్యవసాయంపై అవగాహన ర్యాలీ జరిగింది. ప్రస్తుత సీజన్‌లో నవధాన్యాలు, పలురకాల పంటలు సాగు చేసే విధానంపై ప్రయోగాత్మకంగా రైతులకు వివరించారు. అదేవిధంగా సేంద్రియ ఎరువుల వాడకం వలన కలిగే ఉపయోగాలు, అధిక దిగుబడులు వంటి వాటిపై ప్రయోగాత్మకంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గూడలి గ్రామంలో రైతులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయం మోడల్ మేకర్ శ్రీనివాసులు, భాగ్యమ్మ, భాగ్యలక్ష్మి, భానుకుమారి, సీసీలు శ్రీకాంత్, శంకర్, రైతులు వెంకటకృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.

ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరవప్రదమైంది

డక్కిలి, ఏప్రిల్ 30 : (ఆంధ్రజ్యోతి) : ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరవప్రదమైందని ఎంపీడీవో గుణశేఖర్ రెడ్డి అన్నారు. మార్లగుంట ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తూ పదవీవిరమణ పొందిన యానాది శెట్టిని బుధవారం ఎంఈవో కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఎంఈవోలు కిల్లి వెంకటేశ్వర్లు, పిన్నక జగదీష్ బాబులు ఆయన సేవలను కొనియాడారు. ఆయన విశ్రాంత జీవితం ప్రశాంతంగా సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మోపూరు జడ్పీ ఉన్నత పాఠశాల, దేవునివెల్లపల్లి గిరిజన కాలనీ ప్రాథమిక పాఠశాల హెచ్ఎంలు దాసరి నాగభూషణం, దూడల పెంచలయ్యలు ఆయన్ను పూలమాలలు, శాలువలతో ఘనంగా సత్కరించారు.

ప్రశాంతంగా పాలిసెట్

గూడూరు, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్షలైన పాలిసెట్ పరీక్షలు బుధవారం ప్రశాంతంగా జరిగాయి. పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, డీఆర్‌డబ్ల్యు, ఎస్‌కేఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, జడ్పీ ఉన్నత బాలుర, బాలికల పాఠశాలలు 5 కేంద్రాలలో ఈ పరీక్షలు నిర్వహించారు. ఉదయం 11 నుంచి 1గంట వరకు పరీక్ష నిర్వహించారు. పరీక్ష కేంద్రాలోకి విద్యార్థులను గంట ముందు అనుమతించారు. ఈ 5 కేంద్రాల్లో 1221 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సివుండగా 1037 మంది పరీక్షలకు హాజరయ్యారని పరీక్షా కేంద్రాల అధికారులు తెలిపారు. పరీక్షలకు ఎగ్జామ్ కో-ఆర్డినేటర్‌గా పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ రవికృష్ణ వ్యవహరించారు.

గడువులోగా పనులు పూర్తిచేయాలి



క్రిస్‌సిటీలో జరుగుతున్న పనులను పరిశీలిస్తున్న జేసీ శుభంబన్సల్

చిల్లకూరు, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తమ్మినపట్నం గ్రామ సమీపంలోని క్రిస్‌సిటీలో జరుగుతున్న పనులను గడువులోగా పూర్తిచేయాలని జేసీ శుభం బన్సల్ ఆదేశించారు. బుధవారం క్రిస్‌సిటీలో జరుగుతున్న నిర్మాణపనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తీగపాళెం సమీపంలో రోడ్డు నిర్మాణ పనులకు సంబంధించి భూసేకరణలో నిర్వాసితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు. వీరికి అనువైన ప్రాంతంలో స్థలాలు కేటాయించ డంతోపాటు మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు శ్రీనివాసులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా పనులు కల్పించాలి

గూడూరు, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): ఉపాధిహామీ పథకంలో కూలీలకు పారదర్శకంగా పనులు కల్పించేలా సిబ్బంది చర్యలు తీసుకోవాలని డ్వామా పీడీ శ్రీనివాసప్రసాద్ అన్నారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధి సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పనులు జరిగే ప్రాంతాల్లో వసతులు కల్పించాలన్నారు. ఏపీడీ వరప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

అడవిని చెరపడుతుంటే అధికారులు పట్టించుకోరా?



జడ్పీటీసీ సభ్యుడు సుమన్‌కుమార్

నారాయణవనం, ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి): గుడి పేరుతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ అడవిని చెరపడుతున్నా అధికారులు నిమ్మకునీరెత్తి వ్యవహరిస్తున్నారని జడ్పీటీసీ సభ్యుడు కోనేటి సుమన్ కుమార్ ధ్వజమెత్తారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... మండలంలోని సింగిరికోనకు 20 అడుగుల రోడ్డు వేయాల్సి ఉండగా, సుమారు 40 అడుగుల నిర్మిస్తూ పచ్చదనాన్ని నేలకూల్చుతున్నారని మండిపడ్డారు. దీనికి తోడు పీడీ శ్రీనివాస ప్రసాద్ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని వాపోయారు. ఇకపోతే తమ సొంత మండలంలో నిర్వహిస్తున్న సింగిరికోన రోడ్డు పనుల ప్రారంభానికి ఎమ్మెల్యే ఆదిమూలానికి సమాచారం ఇవ్వకపోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. సింగిరికోన రోడ్డుకు సంబంధించి ముందు రూ.4.5 కోట్లు అంచనా వ్యయంపై స్థానిక సర్పంచు ద్వారా తీర్మానాలు చేశారని, అయితే తదనంతరం ఎటువంటి తీర్మానాలు లేకుండా రూ.6.5 కోట్లు పెంచుకోవడం ఎలా సాధ్యమైందని ప్రశ్నించారు. ఇక రోడ్డు నిర్మాణాన్ని ఉపాధి హామీ పథకంలో చేపడుతూ కార్మికులతో కాకుండా యంత్రాలతో పనులను జరిపించారని వాపోయారు. ఎర్రచందనం చెట్లు కూడా ఉన్నాయని, వాటిని ఏమి చేశారో, ఎవరికి విక్రయించారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఇదే విషయమై మంగళవారం జరిగిన జడ్పీ సమావేశంలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశామన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాసులు

బుచ్చినాయుడుకండ్రిగ, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పల్లమాలలో ప్రజా ప్రగతి ట్రస్టు ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయంపై రైతులకు బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డీపీఎం ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ ఆరోగ్య సమస్యల నుంచి బయట పడాలంటే ప్రతి ఒక్కరూ ప్రకృతి వ్యవసాయంపై మక్కువ పెంచుకోవాలన్నారు. అనంతరం ప్రజా ప్రగతి ట్రస్టు చైర్మన్ శ్రీనివాసులు మాట్లాడుతూ... రసాయన ఎరువులతో పండించిన పంటలు తినడం వలన అనేక మంది పలు రోగాలతో ఆస్పత్రుల చుట్టూ తిరుగుతున్నారన్నారు. ప్రకృతి వ్యవసాయానికి ప్రభుత్వం ప్రోత్సహాలు ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ తిమ్మయ్య, ఎస్ఐ విశ్వనాథనాయుడు ట్రిబుల్ ఏ సంస్థ ప్రతినిధి మెహన్, ట్రస్ట్ మేనేజర్ నాగరాజు, చంద్రిక తదితరులు పాల్గొన్నారు.

శాస్త్రోక్తంగా అంకురార్పణం



గణపతి ఉత్సవ విగ్రహానికి పూజలు

నారాయణవనం, ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి): టీటీడీ పరిధిలోని నారాయణవనం కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయానికి అనుబంధ ఆలయమైన మరగదవల్లీ సమేత అగస్త్యేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల అంకురార్పణం శాస్త్రోక్తంగా నిర్వహించారు. బుధవారం ఉదయం స్వామి అమ్మవార్లకు ప్రత్యేక అలంకరణలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం 5.30 గంటలకు గణపతి ఉత్సవం నిర్వహించి, గ్రామంలో ఊరేగించారు. 6.30 గంటలకు బ్రహ్మోత్సవాల అంకురార్పణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయాధికారి నాగరాజు, ఏఈవో రవి, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీకాళహస్తి సత్యవేడు

మేడేను విజయవంతం చేయండి

శ్రీకాళహస్తి, ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి): మేడేను విజయవంతం చేయాలని ఐఎఫ్‌టీయూ డివిజన్ నాయకుడు జాకీర్ కోరారు. పట్టణంలోని ఐఎఫ్‌టీయూ కార్యాలయంలో బుధవారం మేడే కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం 9గంటలకు ఐసీడీఎస్ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరణ అనంతరం 300మంది కార్మికులతో ర్యాలీ నిర్వహిస్తామన్నారు.

అభివృద్ధి, సంక్షేమం సీఎం చంద్రబాబుతోనే సాధ్యం



గొడ్డేటివాగుపై వంతెన నిర్మాణానికి భూమిపూజ

పిచ్చాటూరు/ సత్యవేడు, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): అభివృద్ధి, సంక్షేమం సీఎం చంద్రబాబుతోనే సాధ్యమని ఎమ్మెల్యే ఆది మూలం అన్నారు. బుధవారం నారాయణ రాజుకండ్రిగ వద్ద గొడ్డేటివాగుపై వంతెన నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... పిచ్చాటూరు, నాగలాపురం, నారాయణరాజుకండ్రిగ సమీపంలో ఉన్న వంతెన గత ఏడాది కురిసిన భారీ వర్షాలకు కూలిపోయి రెండు మండలాల ప్రజల రాకపోకలకు అంతరాయం ఏర్పడిందన్నారు. వంతెన పునర్నిర్మాణం కోరుతూ ప్రభుత్వానికి విన్నవించగా పనులు మంజూరయ్యాయన్నారు. అనంతరం నాగలాపురం మండలం వేంపాకం పంచాయతీలోని గోపాలపురం చేరుకుని అక్కడ మరో బ్రిడ్జి పనులకు ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ ఇళం గోవన్‌రెడ్డి, నాయకులు పద్దురాజు, శ్రీనివాసయాదవ్, ఎంపీటీసీ ప్రేమ సెల్వకుమార్, మాజీ ఎంపీపీ మురళి, మాజీ వైస్ ఎంపీపీ అన్బు, ప్రజాప్రతినిధులు కూటమి నేతలు పాల్గొన్నారు.

టైలరింగ్ శిక్షణ ప్రారంభం

నారాయణవనం (ఆంధ్రజ్యోతి): మహిళల ఆర్థిక ప్రగతి, అభ్యున్నతి లక్ష్యంగా రాష్ట్రప్రభుత్వం పనిచేస్తున్నదని ఎమ్మెల్యే ఆదిమూలం పేర్కొన్నారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలోని కమ్యూనిటీ భవనంలో బీసీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో టైలరింగ్ ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. జడ్పీటీసీ సభ్యుడు సుమన్ కుమార్, ఎంపీడీవో శేఖర్, జిల్లా కోర్డినేటర్ పద్మ, ఏపీఎం, ఐసీడీఎస్ సూపర్‌వైజర్, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పౌర హక్కులపై అవగాహన



సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ

శ్రీకాళహస్తి, ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఎంపేడు ఈశ్వరయ్య ఎస్టీకాలనీలో సివిల్ రైట్స్‌డే కార్యక్రమాన్ని డీఎస్పీ నరసింహమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు తమ హక్కులు, నూతన చట్టాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. విద్య ఆవశ్యకతను వివరించారు. ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల పేదరిక నిర్మూలనకు ఎలాంటి పథకాలను ప్రవేశపెట్టిందో వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రఫిక్‌ఖాన్, రూరల్ సీఐ రవి నాయక్, టీడీపీ నాయకులు తాటిపర్తి ఈశ్వర రెడ్డి, రవీంద్రనాథరెడ్డి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

● బుచ్చినాయుడుకండ్రిగ (ఆంధ్రజ్యోతి): గిరిజనులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని తహసీల్దార్ శ్రీదేవి తెలిపారు. మండలంలోని లక్ష్మీపురం గిరిజన కాలనీలో సామాజిక న్యాయంపై రెవెన్యూ, మండల పరిషత్, పోలీసు శాఖల ఆధ్వర్యంలో అవగాహన సమావేశం నిర్వహించారు. ఎంపీపీ మేకల సుబ్బలక్ష్మి, సీఐ తిమ్మయ్య, ఎస్ఐ విశ్వనాథ నాయుడు, ఆర్ఐ నల్లయ్య ఇతర శాఖాధికారులు పాల్గొన్నారు.

● రేణిగుంట (ఆంధ్రజ్యోతి): మండలంలోని కృష్ణాపురం పంచాయతీ ఎస్టీ కాలనీలో పౌర హక్కులపై రేణిగుంట అర్బన్ సీఐ జయచంద్ర అవగాహన కల్పించారు. గాజుల మండ్యం పోలీస్‌స్టేషన్ పరిధిలోని కొత్త మంగళంలో ఎస్ఐ సుధాకర్ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు పౌర హక్కులపై అవగాహన కల్పించారు.

ప్రశాంతంగా పాలిసెట్



ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో పరీక్ష రాస్తున్న విద్యార్థులు

సత్యవేడు, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ అంబేడ్కర్ బాలికల గురుకుల పాఠశాలలో బుధవారం నిర్వహించిన పాలిసెట్ ప్రశాంతంగా జరిగింది. ప్రవేశ పరీక్షకు మొత్తం 300 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 240 మంది హాజరైనట్టు పరీక్ష కో ఆర్డినేటర్, ప్రభుత్వ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ ఉషాదేవి తెలిపారు. వీరిలో 174 మంది బాలురు, 66 బాలికలున్నట్లు ఆమె తెలిపారు. కాగా పరీక్షలకు చీఫ్ సూపరింటెండెంట్లుగా కె.ప్రసూన, ఏ.రిజ్వానా వ్యవహరించారు. అబ్జర్వర్ జే.కృష్ణమూర్తి, స్క్వాడ్ లక్ష్మీపతి పర్యవేక్షించారు. కాగా ఈ ఏడాది పాలిసెట్ మొదటి సారిగా సత్యవేడులో నిర్వహించడం విశేషం.

బాట ఆక్రమణలను తొలగించండి

పిచ్చాటూరు, ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఓబుల రాజుకండ్రిగ దళితవాడకు వెళ్లే బాట ఆక్రమణలను తొలగించాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి జనార్దన్ డిమాండ్ చేశారు. బుధవారం దళితులతో కలసి తహసీల్దార్ సుబ్రహ్మణ్యంకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వైసీపీ నాయకుడు బాలాజీ నాయుడు దళితవాడకు వెళ్లే దారిని ఆక్రమించాడని, దీనిపై అధికారులు సర్వే చేసి ఆక్రమణ జరిగిందని నిర్ధారించారన్నారు. తక్షణం చర్యలు తీసుకుని బాట ఆక్రమణ తొలగించాలని కోరారు. స్పందించిన తహసీల్దార్ సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు రమేష్, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి రామచంద్రారెడ్డి, ఓబులరాజు కండ్రిగ దళితులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా రాజధాని అమరావతి

శ్రీకాళహస్తి, ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి): ఆంధ్రుల ప్రజారాజధాని అమరావతి అని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డివారి గురవారెడ్డి అన్నారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో బుధవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ... అమరావతి పునర్నిర్మాణ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు నాయకత్వంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ సారథ్యంలో శుక్రవారం ప్రారంభించనుండడం శుభపరిణామమన్నారు. సీఎం చంద్రబాబుపై నమ్మకంతో 33వేల ఎకరాలను రైతులు రాజధాని కోసం ఇచ్చారన్నారు. రాఘవులుయాదవ్, అస్మత్, వెంకటేశ్వరచౌదరి, మునిరాజా యాదవ్, మునెయ్య తదితరులు పాల్గొన్నారు.

స్కౌట్స్ అండ్ గైడ్స్‌తో క్రమశిక్షణ

కేవీబీపురం, ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి): విద్యార్థి దశ నుంచే స్కౌట్స్ అండ్ గైడ్స్ శిక్షణ ఎంతో అవసరమని డీఈవో కె.వి.ఎన్. కుమార్ చెప్పారు. ఐదు రోజులుగా మండలకేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో సౌట్స్ అండ్ గైడ్స్‌పై 20 మండలాల విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన విషయం విదితమే. చివరిరోజు శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డీఈవో హాజరయ్యారు. ప్రతిభ కనబరచిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, బహుమతులను అందజేశారు. ఇకపై ప్రతి పాఠశాలలో స్కౌట్స్ అండ్ గైడ్స్ శిక్షణను ప్రారంభిస్తామని తెలిపారు. ఏఎంవో శివశంకరయ్య, మధు, ఎంఈవోలు లక్ష్మీపతి, రవికుమార్, ప్రిన్సిపాల్ మోహన్‌రెడ్డి, సుకన్య పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడికి తీవ్రగాయాలు



పోలీసులు స్వాధీనం చేసుకున్న లారీ

శ్రీకాళహస్తి, ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. ఈ ఘటన శ్రీకాళహస్తి పట్టణ శివార్లలోని ఎల్ఐసీ కాలనీ వద్ద చెన్నై రహదారిపై బుధవారం సాయంత్రం జరిగింది. శ్రీకాళహస్తి పట్టణం కొండమిట్టకు చెందిన మధు(30) ఓ బీజేపీ నేత కారు డ్రైవర్. సొంతపనుల నిమిత్తం ద్విచక్ర వాహనంపై పట్టణ శివార్లకు వెళ్లాడు. అక్కడి నుంచి తిరిగి ఇంటికి వస్తుండగా ఎల్ఐసీ కాలనీ వద్ద గ్యాస్ గోదాము సమీపంలో చెన్నై రహదారిపై ద్విచక్ర వాహనం, లారీ ఢీకొన్నాయి. ఈ ఘటనలో మధు తీవ్రంగా గాయపడ్డాడు. బీఎన్‌కండ్రిగ సీఐ తిమ్మయ్య, ఎస్ఐ విశ్వనాథ్‌నాయుడు అటుగా వెళ్తూ రోడ్డు ప్రమాదాన్ని గుర్తించి లారీని డ్రైవర్ సహా అదుపులోకి తీసుకున్నారు. క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం ప్రైవేటు వైద్యశాలకు తరలించారు. అనంతరం టూటౌన్ పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకుని లారీని స్టేషన్‌కు తరలించారు. రెండవ పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

సత్యవేడు పోలీస్ స్టేషన్ తనిఖీ

సత్యవేడు, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): సత్యవేడు పోలీస్ స్టేషన్, సీఐ కార్యాలయాన్ని ఎస్పీ హర్షవర్ధన రాజు తనిఖీ చేశారు. బుధవారం పలు మండలాల్లో పర్యటించిన ఎస్పీ రాత్రి స్థానిక సీఐ కార్యాలయం, పోలీస్ స్టేషన్ చేరుకుని రికార్డులను పరిశీలించి, వివరాలను అడిగి తెలుసుకున్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. వేసవి కాలం దృష్ట్యా గ్రామీణ ప్రాంతాల్లో చోరీలు జరగకుండా రాత్రి వేళల్లో పెట్రోలింగ్ నిర్వహించాలన్నారు. ● నాగలాపురం మండలం సురుటుపల్లెలోని చెక్‌పోస్టును ఎస్పీ పరిశీలించారు. రికార్డులను తనిఖీ చేసి సిబ్బందికి పలు సూచనలు చేశారు.

పుత్తూరు వార్తలు

మాకు చెప్పకుండా అజెండా కూర్పు

వైసీపీ కౌన్సిలర్ల అసంతృప్తి ● పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆమోదం



పహల్గాం ఉగ్రదాడి మృతులకు శ్రద్ధాంజలి ఘటిస్తున్న కౌన్సిల్ సభ్యులు, అధికారులు

పుత్తూరు, ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి): తమకు చెప్పకుండా అజెండా కూర్పు చేయడంపై కౌన్సిలర్లు మున్సిపల్ చైర్మన్ హరి, కమిషనర్ మంజునాథ్ గౌడ్‌ను ప్రశ్నించారు. స్వీట్లు, మజ్జిగ ఇచ్చి నాలుగేళ్లు కౌన్సిల్ సమావేశాల్ని నిర్వహించారని, తమ వార్డులో సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదని 18వ వార్డు కౌన్సిలర్ రాధ అసంతృప్తి వ్యక్తం చేశారు. బుధవారం స్థానిక మున్సిపల్ కౌన్సిల్ సమావేశం కౌన్సిలర్ల అసంతృప్తి, అసహనాల నడుమ సాగింది. అజెండాను మున్సిపల్ చైర్మన్ అనుమతితో సిద్ధం చేస్తామని కమిషనర్ పేర్కొన్నారు. వార్డులకు సంబంధించి పనులు, సమస్యలను తెలియజేయాలని సూచించారు. మున్సిపాలిటీలో నిధుల ఆధారంగా తాగునీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణకు సంబంధించిన అభివృద్ధి పనులకు మాత్రమే ఆమోదం తెలపగా, కల్వర్టులు, కాలువల నిర్మాణానికి సంబంధించి పనులను పక్కన పెట్టారు. యధావిధిగా కౌన్సిలర్లు తమ వార్డుల్లో జరిగే అభివృద్ధి పనుల సమాచారం ఇవ్వడం లేదని ప్రస్తావించారు. ఆయా వార్డుల్లో కౌన్సిలర్లకు సమాచారం ఇవ్వాలని ఏఈలకు సూచించారు. పారిశుధ్య నిర్వహణ, కాలువల్లో మురుగు తొలగింపును ప్రశ్నించారు. వైస్ చైర్మన్ జయప్రకాష్, పలువురు కౌన్సిలర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నూతన చట్టాలపై అవగాహన కల్పించండి: ఎస్పీ



వడమాలపేటలో సీజ్ చేసిన వాహనాలను పరిశీలిస్తున్న ఎస్పీ

వడమాలపేట, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని తిరుపతి జిల్లా ఎస్పీ హర్షవర్ధన రాజు చెప్పారు. బుధవారం వడమాలపేట పోలీస్ స్టేషన్‌ను ఆయన తనిఖీ చేశారు. సిబ్బంది డ్యూటీ చార్ట్ ను పరిశీలించారు. బయట డ్యూటీలకు వెళ్లే సమయంలో ఇచ్చిన పాస్ పోర్టుల వివరాల రిజిస్టర్‌ను పరిశీలించారు. పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. వివిధ కేసుల్లో సీజ్ చేసిన వాహనాలను పరిశీలించారు. స్పెషల్ బ్రాంచ్ సీఐ సాధిక్ అలీ, ఎస్ఐ ధర్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అలసత్వం వద్దు

పుత్తూరు అర్బన్(ఆంధ్రజ్యోతి): విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని తిరుపతి జిల్లా ఎస్పీ హర్షవర్ధన రాజు హెచ్చరించారు. బుధవారం సాయంత్రం పుత్తూరు పోలీస్ స్టేషన్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్ ఆవరణతో పాటు రికార్డులను పరిశీలించారు. సిబ్బంది విధినిర్వహణ, కేసుల వివరాలు నమోదు చేసే బోర్డులను తిలకించారు. అనంతరం డీఎస్పీ రవికుమార్, సీఐ సురేంద్రనాయుడుకు పలు సూచనలు చేశారు. అంతకుముందు సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది కొరతపై డీఎస్పీని ఆరా తీశారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా మాట్లాడాలన్నారు. 16 అంశాలతో కూడిన బోర్డులో రోజు వారి వివరాలు నమోదు చేయాలన్నారు. పీజీఆర్ఎస్, పల్లె నిద్ర కార్యక్రమాలు ప్రజల విశ్వాసాన్ని చూరగొన్నాయని తెలియజేశారు.

సదాశివేశ్వరాలయ వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభం

పుత్తూరు టౌన్, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని కామాక్షి సమేత సదాశివేశ్వరాలయ వార్షిక బ్రహ్మోత్సవాలు బుధవారం ధ్వజారోహణంతో ప్రారంభమయ్యాయి. ఉదయం 7 గంటలకు స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. అనంతరం ధ్వజరోహణంతో ఉత్సవాలకు అంకురార్పణ చేశారు. ఈ ఉత్సవాలు 10 రోజులు పాటు నిర్వహించనున్నారు. నిత్యం సాయంత్రం స్వామిఅమ్మవార్లకు రోజుకో వాహన సేవలుంటాయని ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా ఈనెల 1న గురువారం కామాక్షి దేవి సమేత సదాశివుడు చంద్రప్రభ వాహనంపై ఊరేగుతూ భక్తులను కటాక్షించనున్నారు.

డీవైఈవో ప్రభాకర్‌రాజుకు వీడ్కోలు

పుత్తూరు, ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి): పుత్తూరు డీవైఈఓగా పదవీ విరమణ చేసిన ప్రభాకర్‌రాజుకు డివిజన్‌లోని ఎంఈవోలు ఘనంగా వీడ్కోలు పలికారు. స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో బుధవారం డీవైఈవోకు సన్మాన సభ జరిగింది. ఈ సందర్భంగా పలువురు ఎంఈవోలు మాట్లాడుతూ సుదీర్ఘంగా విద్యాశాఖకు ఆయన చేసిన సేవలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవోలు తిరుమలరాజు, బాలసుబ్రమణ్యం, అంజనేయులు శెట్టి, వసుమతి దేవి, శ్రీరవి, ప్రధానోపాధ్యాయులు కుమార్‌వేలు, ఆనంద్‌బాబు, వేములు, చెంగల్‌రాజు, భారతి పాల్గొన్నారు.

ముక్కంటి సేవలో ఖాదీ, విలేజ్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్

శ్రీకాళహస్తి, ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి): జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామిని బుధవారం రాష్ట్ర ఖాదీ, విలేజ్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కేకే చైదరి దర్శించుకున్నారు. ఆలయ అధికారులు ఆయనకు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం మృత్యుంజయ స్వామి సన్నిధి వద్ద వేదపండితులు ఆయన్ను ఆశీర్వదించి స్వామిఅమ్మవార్ల తీర్థప్రసాదాలు, జ్ఞాపిక అందజేశారు. టీడీపీ నాయకులు బాలాజీరెడ్డి, సుబ్బయ్య, ఖాదర్, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి



టైలరింగ్ శిక్షణ ప్రారంభోత్సవంలో యుగంధర్ రెడ్డి తదితరులు

వరదయ్యపాళెం, ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి): మహిళలు ఆర్థికంగా ఎదగడానికి అవకాశాలు కల్పిస్తామని వరదయ్యపాళెం టీడీపీ మండల అధ్యక్షుడు యుగంధర్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని సచివాలయం-1లో మహిళలకు బీసీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఉచిత టైలరింగ్ శిక్షణ కేంద్రాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మొదటి విడతలో 70 మంది బీసీ మహిళలకు 90 రోజుల పాటు శిక్షణ ఇవ్వడమేకాకుండా ఉచితంగా కుట్టు మెషిన్ అందిస్తామన్నారు. వార్డు సభ్యురాలు మునిభూషణమ్మ, టీడీపీ నాయకులు ఫిరోజ్‌ఖాన్, రమేష్‌రెడ్డి, సురేష్‌రెడ్డి, సురేష్‌నాయుడు, ఎంపీడీవో ప్రసాద్, ఈవో బసిరెడ్డి, ప్రోగ్రాం కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

రేణిగుంట అర్బన్ సీఐగా జయచంద్ర బాధ్యతల స్వీకరణ



రేణిగుంట, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): రేణిగుంట అర్బన్ సీఐగా జయచంద్ర బుధవారం అర్బన్ పోలీస్ స్టేషన్‌లో బాధ్యతలను స్వీకరించారు. ఏర్పేడులో సీఐగా విధులు నిర్వహిస్తున్న జయచంద్ర సాధారణ బదిలీల్లో భాగంగా రేణిగుంట అర్బన్ పోలీస్ స్టేషన్‌కు బదిలీ అయ్యారు. కాగా ఇక్కడ సీఐగా విధులు నిర్వహిస్తున్న శరత్ చంద్ర వీఆర్‌కు బదిలీ అయిన విషయం విదితమే.

తాగునీటి పైప్‌లైన్‌కు మరమ్మతులు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్



రేణిగుంట, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): పైప్‌లైన్‌కు మరమ్మతులు చేపట్టి తాగునీటి వృథాను పంచాయతీ అధికారులు అరికట్టారు. తూకివాకం పంచాయతీ పరిధిలోని గువ్వలకాలనీ వద్ద ఇటీవల రైల్వే ట్రాక్ నిర్మాణానికి ఆ ప్రాంతంలోని ఇళ్లను తొలగించి పనులు ప్రారంభించారు. కూల్చివేత సందర్భంగా అదే ప్రాంతంలో ఉన్న పంచాయతీ కొళాయి ధ్వంసమైంది. చాలా రోజులుగా నీరు వృథాగా పోతోంది. దీనిపై గత నెల 28న 'వృథాగా తాగునీరు' అన్న శీర్షికన ఆంధ్రజ్యోతి దినపత్రికలో కథనం ప్రచురితమైంది. ఈక్రమంలో బుధవారం పంచాయతీ సిబ్బంది తాగునీటి పైపు లైనుకు మరమ్మతులు చేపట్టి నీటి వృథాను అరికట్టారు. కొత్త కొళాయిని ఏర్పాటు చేశారు.

తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం



పైప్‌లైన్ నిర్మాణం కోసం తీసిన గొయ్యి

కేవీబీపురం, ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి): మండలంలోని కళత్తూరు దళితవాడలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం పంచాయతీ నిధులతో పనులు ప్రారంభించారు. ప్రతి ఇంటికి ట్యాంకుతో సంబంధం లేకుండా డైరెక్టు కెనెక్షన్ ఏర్పాటు చేస్తూ ఈ పథకాన్ని ప్రవేశపెట్టారు. గతంలో ఏర్పాటు చేసిన ట్యాంకుకు సకాలంలో మరమ్మతులు చేపట్టక పోవడంతో తాగునీటి సమస్య తలెత్తింది. ఇకపై ఆ సమస్యలేకుండా ప్రతి ఇంటికి పైపులైను ఏర్పాటు చేసి తాగునీరు అందించనున్నారు.

ముక్కంటి సేవలో ఛత్రపతి శివాజీ వారసుడు



శ్రీకాళహస్తి, ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి): జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరుడిని బుధవారం ఛత్రపతి శివాజీ వారసుడు సంభాజీ రాజే ఛత్రపతి దర్శించుకున్నారు. ముందుగా ఆయన ప్రత్యేక రాహుకేతు సర్పదోష నివారణ పూజలను చేయించుకున్నారు. మృత్యుంజయస్వామి సన్నిధిలో వేదపండితులు ఆయనను ఆశీర్వదించి స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈకార్యక్రమంలో శ్రీకాళహస్తీశ్వరాలయ పాలకమండలి మాజీ చైర్మన్ అంజూరు శ్రీనివాసులు, మున్నా రాయల్, సురేష్, కంఠా ఉదయ్‌కుమార్ పాల్గొన్నారు.